# శోధనను జయించుట

## అనుదిన విజయం కొరకై
## వాక్యానుసారమైన సూత్రములు

రచన : రాల్ఫ్ బి.లాయిడ్

అనువాదం : సువార్తవాణి హేమంత్

**OVER COMING TEMPTATION**
by
**Ralph B. Lloyd**


**Copies are available from**
**Rev. Dr. B. Lazarus Lalsingh**
Executive Director,
NBE Center (BBPT), Kundan Pally Village,
Rampally Dayara Post., Keesara Mandal,
Ranga Reddy Dist. 501 301. Andhra Pradesh, South India




# శోధనను జయించుట - ఉపోద్ఘాతము

పరిశుద్ధ లేఖనములో కొన్ని అంశములు మాత్రమే చాలా యెక్కువగా తెలుపబడినవి. వాటిలో ఒకటి పాపము, దానిని యేవిధముగా జయించాలి? దేవుడు మనకు ఎన్నో హెచ్చరికలు మరియు సూచనలను యిచ్చి పాపములో పడిపోకుండా, దేవునిని మెప్పించగల ఫలభరిత జీవితము జీవించుటకు యిచ్చెను. అదేవిధముగా చాలామంది జయించినవారున్నారు మరియు పాపము విషయములో జయించలేక చాలామంది ఓడిపోయిన వారున్నారు. అనగా మన జీవితము నిజముగా క్రీస్తుతో ముడిపడియున్నది. మనము ఆయనకు విధేయులైయుండుటకు, ఆయన కొరకు ఫలించెడి వారిగా ఉండుటకు మన శక్తిని నిరూపించుకొనవచ్చును. క్రైస్తవ పరిపక్వతను నిర్వచించినట్లయిన, క్రైస్తవ శక్తి యేదనగా పాపమును గ్రహించి, దాని నుండి తొలగిపోవుట, మన జీవితములోను, పరిచర్యలోను జయము పొందుట అనునది శరీర కార్యములను చంపు విషయములోను, శోధనను జయించు విషయములోను, నేరుగా జరుగవలసిన కార్యమైయున్నది. ఈ విధముగా చేయుట వలననే క్రీస్తును ధరించుకొనినవారమై, ఆత్మలో సంపూర్ణత గలవారమై ఆయనను సేవించగలమురీ చిన్న పుస్తకములో బైబిలు బోధనలను, క్రమశిక్షణలను సంగ్రహించి యీ కష్టమైన అంశమును తెలుపుటకును, ప్రాథమిక సూత్రములను తెలిపి వాటిని చదువువారు జ్ఞాపకముంచుకొని నమ్మకముగా ఉపయోగించుకొనుటకు వ్రాయబడినది.

ఇందులోని ప్రధాన భాగములను గ్రహించి, వాటి విషయమైన రెఫరెన్సులను బైబిలు సూత్రములతో లోతుగా కలిసి యివ్వబడినవి. “ఆత్మీయ పోరాట” విషయములో దానిని అర్ధము చేసుకొనుటకు లేఖనము చాలా ప్రాముఖ్యమైనది. అందువలన నా పదములను తక్కువగా చేసి, యెక్కువగా బైబిలు తలంపులను చక్కగా గ్రహించుటకును, ఆ తరువాత లేఖనములను చదువు విషయములోను, ధ్యానించు విషయములోను కావలసిన రెఫరెన్సులు యివ్వబడినవి. చివరిగా నా యొక్క ప్రార్థన మరియు కోరిక యేమనగా దేవుడు తన వాక్యమును మరియు ఈ పుస్తకమును ఉపయోగించుట వలన మీకు ప్రోత్సాహము కలుగునట్లును, మిమ్మును ముందుకు నడుపుటకు, క్రీస్తు సేవ కొరకు ఆయనతో సంబంధము విషయములో పాపము అనునది నిన్ను నిదానింపజేసి, తొందరపెట్టునదైతే, మానవాతీతమైన శక్తితో పాపమును జయించుటకు శక్తిననుగ్రహించును. దేవుడు (హెబ్రి 12 : 1 - 2) మన ప్రభువైన యేసు మిమ్మును అత్యధికముగా ఆశీర్వదించి, మిమ్మును ఆయన యెదటను, వాక్యము వలనను తగ్గించుకొనునట్లు చేసి, ఆయన యొక్క సూత్రములను మన జీవితములో ఖచ్చితముగా అన్వయింపజేయును గాక!

**“రాల్ఫ్ లాయిడ్**

# ముందుమాట



ప్రియ పాఠకులారా;

"శోధనను జయించుట" అనే ఈ చిన్న పుస్తకమును నా స్నేహితుడు రాల్ఫ్ బి.లాయిడ్ గారు రచించుట మాత్రమేకాక సేవకుల సదస్సులలో బోధించుట ద్వారా అనేకమంది - వ్యక్తిగతముగాను, సంఘపరంగాను ఆశీర్వదించబడ్డారని తెలుపుటకు సంతోషించుచున్నాను. ఈ రోజుల్లో సేవకులు, విశ్వాసులు రకరకాలైన శోధనలలో పడి వాటి నుండి బయటకు రాలేక తమ పవిత్ర జీవిత ప్రయాణమునకు ఆటంకపరచుకున్నవారు కొందరైతే, పూర్తిగా విశ్వాసము నుండి, సేవ నుండి యదార్థజీవిత ఆనందము నుండి తొలగిపోయి నిరాశ నిస్పృహలో సతమతమవుతూ పాపపు ఊబిలో పడిపోయిన వారెందరో.

"మన ప్రధాన యాజకుడు మన బలహీనతల యందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను" (హెబ్రీ = 4 : 15). కనుక ఆ ప్రభువును సేవించు మనము కూడా శోధింపబడుటకు అనేక ఆకర్షణములు మన ఎదుట వస్తునే ఉంటాయి. వస్తున్నాయి కూడా. అయితే కొన్నింటిని జయించటానికి చాలా కష్టమైపోతుంటుంది. గనుక పడిపోతుంటాము. అయితే వాటిని జయించుటకు పరిశుద్ధాత్మ దేవుడు సహాయపడగల్గినంత సమీపంలో ఆయనతో మనం జీవించవలసి ఉంటుంది.

దేవుడు నన్ను శోధించాడు అనే అనాలోచనలతో అనేకమంది మాట్లాడుట నేను విన్నాను. "ఆయన ఎవనిని - శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు - నేను దేవుని చేత శోధింపబడుచున్నానని అనకూడదు. ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును. శోధన సహించువాడు ధన్యుడు; అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును". (యాకోబు=1 : 12-14)

రాల్ఫ్ బి. లాయిడ్ గారి ఉద్దేశ్యము దేవుని బిడ్డలు, ప్రత్యేకంగా దైవసేవకులు శోధనను జయించి జీవించుట ద్వారా తాము ప్రత్యేకంగా దీవించబడుట మాత్రమే కాక దేవుని నామాన్ని మహిమపరచుట జరుగుతుంది.

ఇవ్వబడిన ఈ "శోధనను జయించుట" అనే పుస్తకమును చదివి, గ్రహించి మీ సహవాసములో బోధించుటకు మిమ్మును ప్రత్యేకంగా ప్రేరేపించుచున్నాను.

పరమతండ్రియైన దేవుని కృప మీకు తోడైయుండును గాక.

ప్రభువు సేవలో

**రెవ. డా॥ బి. లాజరస్ లాల్‌సింగ్**

# పునర్నిర్మాణ పద్ధతి యొక్క సారాంశము

ఎ. ప్రభువుతో నీ సంబంధాన్ని పునర్నిర్మించుకో.

శోధనల తీవ్రతను, అవి తరచుగా రావడాన్ని తగ్గించే నిరోధక చర్యలు

"కాబట్టి దేవునికి లోబడి యుండుడి, అపవాదిని ఎదిరించుడి, అపుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును". (యాకోబు 4 : 7 - 8)

1. **భక్తిభావం కలిగి దేవునికి భయపడుము.**
"యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట వలన మనుష్యులు చెడుతనము నుండి తొలగిపోవుదురు. (సామెతలు 16 : 6 బి)

2. **పశ్చాత్తాపపడి దేవుని యెదుట నీ పాపములు ఒప్పుకొనుము.**
"అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు, వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును". (సామెతలు 28 : 13)

3. **నీవు తొట్రుపడేలా చేసే సమస్తాన్ని నీ పరిసరాల నుండి తొలగించుము.**
మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసుకొనకుడి". (రోమా 13 : 14)

4. **అనుదినం దైవవాక్యంతో నీ మనసును నూతనపర్చుకొనుము.**
"మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును"(యోహాను 8 : 31 -32)

5. **ప్రభువు పట్ల నీ గాఢ ప్రేమను తిరిగి వెలిగించుము.**
"నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెనునదియే. ఇది ముఖ్యమైనది మొదటిదియునైన ఆజ్ఞ. (మత్తయి 22 : 37-38)

6. **సజీవయాగముగా నిన్ను నీవే దేవునికి పునఃప్రతిష్టించుకొనుము.**
"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది". (రోమా 12 : 1)

7. **ఆత్మ నింపుదలను తిరిగి పొందుకొనుము.**
"మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు. అయితే ఆత్మపూర్ణులైయుండుడి". (ఎఫెసీ 5 : 18)

**8. దేవుని పరిచర్యకు సంపూర్ణ విధేయతతో నిన్ను నీవే తిరిగి సమర్పించుకొనుము.**

"మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు". (యోహాను 14 : 15)

**9. శోధన నెదుర్కొనుటకు సిద్ధంగా ఉండుము.**

"ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేనే భ్రష్టుడనైపోదునేమో అని నా శరీరము నలగగొట్టి, దానిని లోపరచుకొనుచున్నాను". (1 కొరింథీ 9 : 27)

**10. ప్రభువు యందు మౌనంగా ఉండి, ఆయన కొరకు కనిపెట్టుకొనుచూ, సంపూర్ణంగా ఆయనను నమ్ముకొనుము.**

"నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము. నీవు ఆయనను నమ్ముకొనుము ఆయన నీ కార్యమును నెరవేర్చును..... యెహోవా యెదుట మౌనముగా నుండి ఆయన కొరకు కనిపెట్టుము". (కీర్తన 37 : 5, 7)

**11. బాధ్యత గల భాగస్వామిని పదవిలో చేర్చుకొనుము.**

"ఇనుము చేత ఇనుము పదునగును. అట్లు ఒకడు తన చెలికానికి వివేకము పుట్టించును".(సామెతలు 27:17)

**12. ఎడతెగని ప్రార్థనతో ఆత్మరక్షణను తిరిగి బలపరచుకొనుము.**

"మమ్మును శోధనలోకి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుము".(మత్తయి 6:13)



**1. భక్తిభావం కలిగి దేవునికి భయపడుము.**

"యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట వలన మనుష్యులు చెడుతనము నుండి తొలగిపోవుదురు". (సామెతలు 16 : 6బి)

సర్వశక్తిమంతుడైన దేవుడు ఎవరో నీ దృక్పథంలో వుంచుకొనుటయే శోధనను జయించుటలోని ప్రథమ మెట్టు. ఆయన మన సృష్టికర్త, అంత్యదినాన ఆయన మనకు తీర్పు తీర్చుతాడు. దేవుడు ప్రేమామయుడనీ, క్షమించే తండ్రియనీ మనం భావిస్తుంటాము అది వాస్తవమే, అయితే ప్రేమామయుడైన మన తండ్రి దహించు అగ్నియనీ, మనలను పవిత్రపర్చడానికి క్రమశిక్షణ నిచ్చేవాడనీ, పాపమును ద్వేషించి ప్రతి దినం కోపపడేవాడనీ, (కీర్తన 7 : 11) ఆయనను చూసిన వారంతా భయంతో వణకునట్లు భీతిని కలిగించేవాడనీ (యెషయా 6 : 5, ప్రకటన 1 : 17) మనమెంత వరకు గ్రహించాము? దేవుడు పాపమును దండిస్తాడు. బుద్ధిహీనులను త్రోసివేస్తాడు, గర్విష్టులను ఎదిరించి వారిని అసహ్యించుకుంటాడు. (సామెతలు 16 : 5) క్రైస్తవులముగా మనం పాపం చేసి తప్పించుకోలేము. ఎందుకంటే ఆయన మనలను క్రమశిక్షణలో పెడతాడు, దానివలన అవిశ్వాసులందరూ నరకాగ్నిలో నిత్యత్వాన్ని గడుపుతారు. (హెబ్రీ 12 : 5-11, ప్రకటన 21 : 8) కాబట్టి ఎవరూ దేనినీ తప్పించుకోలేరు. అయితే దేవుడు దీర్ఘశాంతము గలవాడైనందువలనా, మనచుట్టూ వున్న వారంతా చేస్తున్నందువలనా ఫరవాలేదులే అని మనం కూడా పాపం చేయవచ్చని భావిస్తాం, లేదా ఆయన మనలను వెంటనే శిక్షించడం లేదా సరిచేయడం లేదని సరిపెట్టుకొని మనలను మనమే మోసగించుకుంటాము. ప్రభువు పట్ల మనం భయం కలిగి ఉంటే, పాపం గురించి జాగ్రత్త వహిస్తాము, దానిపట్ల అవగాహన పెంచుకొని దాన్ని చేయకుండా జాగ్రత్త వహిస్తాము. కాబట్టి శోధన జయించుటలో మొదటి మెట్టు ఏదంటే, దేవుని మహాపరిశుద్ధతను మన విశ్వాస నేత్రములతో చూచి, "మన దేవుడు దహించు అగ్ని" అని ఎరిగి (హెబ్రీ 12 : 29) నిత్యత్వ దృక్పథంతో మన జీవితాలను జీవించుట.

- **పాపం చేయకుండుటకై దేవునికి భయపడుము.**

నిర్గమ 20 : 20, ద్వితీ 10 : 12, యోబు 1 : 8, 2 : 3, కీర్తన. 4 : 4-5, 33 : 18, 34 : 7 - 9, 130 : 3 - 4, సామెతలు 8 : 13, 14 : 27, 16 :6, 19, 23 యిర్మియా 32 : 39-40, హెబ్రీ 4 : 1, 1 పేతురు 1 : 17 - 19.

- **దేవునికి కోపం రేపకు లేదా నీ పాపం చేత ఆయనను పరీక్షించకుము.**

ద్వితీ 28 : 58 - 59, కీర్తన 7 : 12, 76 :7, 78 : 17-33,90 : 7 - 11, 99 : 8, మత్తయి 4 : 7, అపొ. కార్య 5 : 9.

- **దేవుని యెదుట తగ్గించుకొని ఆయన వాక్యమునకు భయపడుము.**

సామెత 3 : 7 -8, 11 : 2, 14 : 16, 16 : 18, 18 : 12, 29 : 23 యెష 66 : 2, దాని 4 : 37, ఫిలిప్పీ 2 : 12 - 13, యాకోబు 4 : 6 - 10, 1 పేతురు 5 : 6

- **గర్వాన్ని గుర్తించు. అది నిన్ను ఎలా తొట్రుపడేలా చేస్తుందో గుర్తించు, గర్విష్టులను దేవుడు ఎదిరిస్తాడు.**

సామెత 3 : 7 - 8, 15 : 33, 16 : 5, 18, 22 : 4, 1 పేతురు 5 : 5 - 7.

- **ప్రతి తలంపును, ప్రతి మాటను, ప్రతి క్రియను దేవుడు విమర్శిస్తాడని గుర్తుంచుము.**

కీర్తన 90 : 8, ప్రసంగి 12 : 13 - 14, యిర్మీయా 17 : 10, రోమా 2 : 16, 2 కొరింథీ 5 : 10, హెబ్రీ 4 : 12 - 13, 1 పేతురు 4 : 5.

- **నిన్ను పరిశుద్ధపర్చడానికి దేవుడు నిన్ను శిక్షిస్తాడని తెలుసుకొనుము..**

కీర్తన 39 : 11, సామెతలు 16 : 5, గలతీ 6 : 7 - 8, హెబ్రీ 2 : 2, 12 : 5-11, ప్రకటన 3 : 19

- **దేవునికి, నీపై అధికారులుగా ఉన్న వారికి లోబడుము.**

రోమా 13 : 1 - 7, కొలొస్స 3 : 18, 4 : 1, యాకోబు 4:7, 1 పేతురు 2 : 13, 3 : 7, 5 : 5.

- **జ్ఞానమును సంపాదించుటకు దేవునికి భయపడుము.**

సామెతలు 1 : 7

- **మనుష్యులను నమ్మవద్దు వారికి భయపడవద్దు.**

1 సమూయేలు 15 : 24, సామెతలు 29 : 25, యెషయా 51 :7- 8, 12 - 3, యిర్మీయా 17 : 5 - 8, మత్తయి 10 : 28.

- **నీ స్వబుద్ధిపై ఆధారపడవద్దు.**

సామెతలు 3 : 5 - 6, 28 : 26.

2. పశ్చాత్తాపపడి దేవుని యెదుట నీ పాపమును ఒప్పుకొనుము.

**"అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును". (సామెతలు 28 : 13)**

శోధన జయించుటలో మారు మనస్సు, పశ్చాత్తాపము ముఖ్యపాత్ర వహిస్తాయి. మన పాపములను దేవునితోను ఒకరితో ఒకరును ఒప్పుకోవాలని, మారుమనస్సు పొందాలని దేవుడు ఆజ్ఞాపించాడు. (1 యోహా 1 : 8 - 10 యాకోబు 5 : 16, ప్రకటన 3 : 19). మనలో పాపం లేదంటే, మనం దేవుడిని అబద్ధీకుని చేస్తున్నామని



యోహాను చెబుతున్నాడు. ఈ ఒప్పుకోలు దీనత్వాన్ని కలుగజేస్తుంది. ఇలా చేయాలంటే ఆలోచించి ఏ తప్పును చేశామో కచ్చితంగా చెప్పాలి. మన పాపముల గురించి దేవునికి ముందుగానే తెలిసినా, ఆయన యెదుట ఒప్పుకొని క్షమాపణ అడగటం కొన్నిసార్లు కష్టతరంగా ఉంటుంది. గర్వం, స్వనీతి అడ్డు వస్తుంది. మన తప్పిదాన్ని ఒప్పుకోవడం కంటే దాన్ని మనకు మనం సమర్థించుకోవడం ఇతరులకు అలాగే చెప్పడం సులువు. మరికొన్నిసార్లు మనం పాపం చేసి కూడా దాన్ని గ్రహించము, ఎందుకంటే మనము లేఖనాలను ఎరుగము లేదా వాటిని మరచిపోతాము లేదా దాన్ని లక్ష్యం చేయం. కారణం ఏదైనా, పశ్చాత్తాపపడి వదలుకోని పాపం మనకు మన దేవునికి మధ్య అడ్డుగా వుంటుంది. ఆయనకు కోపం తెప్పించి ఆయన తోడి మన సహవాసాన్ని ఆటంకపరుస్తుంది. ఒప్పుకోలుతో సమానమైన మారుమనస్సు అంటే పాపం నుండి వైదొలగుట. పాపపు ప్రవర్తనను విడిచి దేవుని ఆజ్ఞానుసారంగా ముందుకు సాగుటకు సమర్పించుకొనుట. అయితే పాపం చేసిన తర్వాత ఒక్కసారి మాత్రమే చేసేది పాపపు ఒప్పుకోలు.

- **త్రాగుడు, బుద్ధిహీనత, వ్యర్థమైన మాటలు, దుర్వినియోగం చేసిన సమయం గురించి మారుమనసు పొందుము.**

కీర్తన 90 : 12, సామెతలు 14 : 16, 23 : 29 - 35, ఎఫెసీ 4 : 29, 5 : 4, 14 -8.

- **ధనం పట్ల ప్రేమ, దురాశ, ఈ లోక సంబంధమైన వస్తువులపై ఉన్న వ్యామోహం నుండి మారుమనసు పొందుము.**

నిర్గమ 20 : 17, మార్కు 8 : 34 - 38, లూకా 12 : 15, కొలొస్స 3 : 15, 1 తిమోతి 6 : 9 - 11, హెబ్రీ 13 : 5, 1 యోహాను 2 :15- 17.

- **కోపం, భయం, ఆందోళన అబద్ధం చెప్పడం, మిగిలిన అన్ని చెడు తలంపులు, మాటలు క్రియల నుండి మారుమనసు పొందుము.**

నిర్గమ 20 : 17, సామెతలు 16 : 32, మత్తయి 5 : 22, ఎఫెస్సీ 4 : 25-32, కొలొస్స 3 : 8 - 10.

- **నీవు చేసిన క్రియలకు బాధ్యత వహించు, నీవు పాపం చేసి దాని గురించి ఇతరులను నిందించవద్దు.**

యోబు 42 : 1-6, 1 కొరింథీ 10 : 13, యాకోబు 1 : 13 - 14, 2 పేతురు 1 : 3

- నీవు పాపం చేసినప్పుడు దేవునికి విరుద్ధంగా అది చేశావని గుర్తించుకొనుము.

కీర్తన 51 : 4.

- నీ పాపం గురించి దేవునికి ముందే తెలుసు. అయితే దాన్ని నీవే ఒప్పుకోవాలని ఆయన ఆశిస్తాడు. నీవు దేవుని క్షమాపణను, దీవెనను పొందాలంటే ముందు నీవు నీ పాపం ఒప్పుకొని మారుమనస్సు పొంది, ఇతరులను క్షమించాలి.

సామెతలు 28 : 13, యెషయా 30 : 15, మత్తయి 6 : 12 - 15, 18 : 21-35, 1 యోహాను 1 : 8 - 10.

- నీకు కరుణామయుడు జాలి గల న్యాయవాది యేసుక్రీస్తు ఉన్నాడని గుర్తుంచుకో.

హెబ్రీ 2 : 17 - 18, 4 : 15-16, 9 : 14, 1 యోహాను 2 : 1 - 2, ప్రకటన 3 : 19 - 20

- దేవుని శిక్షను పొంది, అందుకై ఆయనకు కృతజ్ఞతలు చెల్లించు.

కీర్తన 94 : 12, 119 : 75, సామెతలు 3 : 11-12, యిర్మీయా 5 : 3, హెబ్రీ 12 : 5 - 11.

3. నీవు తొట్రుపడేలా చేసే సమస్తాన్ని నీ పరిసరాల నుండి తొలగించుము.

"మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసుకొనకుండి. (రోమా 13 : 14)

మనలను తొట్రుపడేలా చేసే విషయాలు లేదా వ్యక్తుల నుండి మనం దూరంగా వెళ్లాలి. శోధించే పరిస్థితుల నుండి మనం దూరంగా వుండడం అవసరం. మనకు కనిపించకుండా వుండి కూడా మనకు అందుబాటులో వుండే పాపపు అలవాటుకు మన శరీరం నిత్యం ఆకర్షించబడుతూంటే మనం పైనున్న వాటిపై మనసు పెట్టడం చాలా కష్టం. మన శరీరాలు అతిగా ఆశించి ఆ దురలవాట్లకు లోనయ్యే మాదకద్రవ్యాలు, పొగాకు, మద్యం, అవినీతి ప్రవర్తన అనే వాటిలో యిది మరింత వాస్తవం. ఆ పాపం వైపుకు మనలకు తిరిగిలాగే ప్రతి చిన్నదానిని మన జీవితం నుండి తొలగించాలి. చలన, చిత్రాలు, పుస్తకాలు, పత్రికలు ఇంటర్నెట్ వాడకంలో అశ్లీలత వుంటే వాటన్నిటిని తొలగించాలి. నీ మనస్సాక్షిని కలవరపర్చే నిగూఢ వస్తువులను మీ గృహం నుండి తొలగించు. మీ మనసుకు కష్టం కలిగించే వస్తువులున్న ఇళ్లకు లేదా విందులకు వెళ్లవద్దు. అందెంత ఖర్చుతో కూడింది అని ఆలోచించకు, నీవు పాపంలో పడటం కన్నా నీవు కోల్పోయే డబ్బు గొప్పదేమీ కాదు. అవినీతికరమైన చలనచిత్రాలను చూడకు లేదా అక్కడికి వెళ్లవద్దు. ఒకవేళ నీకు కేబుల్ టి.వి. వుంటే భవిష్యత్తులో అలాంటి చిత్రాలను చూడకుండా వుండేందుకు దానిని తొలగించుటకు ప్రయత్నించుము. పాపపు అలవాట్లతో నిన్ను శోధించే వాళ్లుంటే, వారికి సువార్తను అందించు, వారితో కలిసి వుండుటకు మానుకో. "మోసపోకుడి, దుష్టసాంగత్యము మంచి నడవడిని చెరుపును". 1 కొరింథీ 15 : 33) ఇతర క్రైస్తవులతో సహవాసం చేయి. అవినీతిపరులతో కాక ఆత్మీయంగా వుండే వారితో సహవాసం చేయి. తినవద్దన్న ఫలాన్ని చూసేటంత దగ్గరగా ఆమె నిలబడడం వల్ల హవ్వ పాపం చేసింది. దేవుడు నిషేధించిన వృక్షం దగ్గరకు వెళ్లకు, దాని ఫలాలను నీ యొద్ద వుంచుకోకు.

- వృక్షానికి దూరంగా ఉండు, ఫలంపై దృష్టి నిలుపకు. శోధన ద్వారం దగ్గరకు వెళ్లకు.

ఆదికాండము 3 : 16, సామెతలు 5 : 8, 7 : 7 -9, 25, 23 : 29-35.

- నిన్ను తొట్రిల్లజేసే మద్యం, మాదకద్రవ్యాలు, ఆహారం, పత్రికలు వంటి వాటిని నీ నుండి తొలగించు.

యెషయా 30 : 22, మత్తయి 5 : 29-30, అపో. కార్య 19 : 19.

- పాపానికి అడ్డుగోడలు నిర్మించుకో, పాపంలో అడుగుపెట్టేందుకు లేదా కొనసాగేటందుకు కష్టమనిపించే అడ్డుగోడలను నిర్మించు ఇంటర్నెట్ లేదా అట్టి హానికరమైన వాటికి నియంత్రణలు పెట్టుకోవాలి. శరీరక్రియలకు ఏ విధమైన వెసలుబాటు కల్పించకు.

కీర్తన 141 : 3-4, యిర్మీయా 4 : 1, రోమా 13 : 14.

- టీ.వి.ని కట్టివేయి! నీ కళ్ల ముందు అనవసర విషయాలను వుంచుకోకు.

కీర్తన 101 : 3 - 4.

- నీతిలేని వారి ఆలోచనలు చెవిన పెట్టకుము. వారి క్రియలలో పాల్గొనకుము.

కీర్తన 1, సామెతలు 5 : 3- 6, 7 : 10-23, 1 కొరింథీ 15 : 33, ఎఫెస్సీ 5 : 6-17, 1 పేతురు 2 : 11-12, 4 : 3 - 4.

- శోధనలు వచ్చే సమయాన్ని లేదా పరిస్థితులను గమనించి వాటికి దూరంగా ఉండుము.

సామెతలు 27 : 12.

- దుష్టమార్గములలో వెళ్లకుండా నీ పాదములను కాచుకొనుము. దుర్మార్గతను అసహ్యించుకొనుము.

కీర్తన 18 : 23, 119 : 101, సామెతలు 4 : 14 - 15, 23 - 27, రోమా 12 :9

4. అనుదినం దేవుని వాక్యంతో నీ మనసును నూతనపర్చుకొనుము.

"మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అపుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8 : 31 - 32)

దేవునితో మన సంబంధం బలంగా వుండటానికి ఆత్మీయంగా దృఢంగా వుండి శోధనలు జయించడానికి తగిన మార్గం, దేవుని వాక్యములో సమయం గడిపి, దాన్ని చదివి, ధ్యానించి, పఠించి, కంఠస్థము చేయుటే. దాన్ని నీవు ప్రేమించి దానిలో నీ సమయాన్ని సాధనను వెచ్చించితే, నీవు విశ్వాసంతో బలపడి శోధనను గుర్తించి తప్పించుకోగలవు. ఆయనలో నిలిచి వుండాలని యేసు ఆజ్ఞాపించాడు. ఆయనయందు మనము, మనలో ఆయన మాటలు నిలిచి వుంటే, మనకిష్టమైన దానిని మనమడగ వచ్చును. అది మనకు అనుగ్రహించబడుతుంది. (యోహాను 15 : 1-8) అనే ఆశ్చర్యకరమైన వాగ్దానం చేశాడు. ఆయన మాటలలో నిలిచియున్న వారే నిజమైన శిష్యులనీ, వారే సత్యమును ఎరుగుదురనీ స్వతంత్రులనీ యేసు పలికాడు. (యోహాను 8 : 31 - 32) దివారాత్రము ఆయన వాక్యమును ధ్యానించే వారి కొరకే యీ జీవితంలోని దేవుని గొప్ప వాగ్దానాలు వున్నాయి. సమయంలేదు అనే సాకు చెప్పకుండా (అదే మన హృదయవాంఛ కావాలి) నీవు యీ దినం టీ.వి.ని ఎంత సేపు చూశావు? అది ఒక అలవాటుగా మారేలా, ఆ అభిరుచిని పెంపొందించుకోవాలి. మన జీవితంలో అది ఒక అలవాటుగా మారితే అదెంత మధురంగా వుంటుందో! లేఖనాల పట్ల ఒకవేళ నీకు విసుగుపుట్టినా, ఆసక్తి తగ్గినా, నీవు ఏమి పోగొట్టుకొంటున్నావో నీకు తెలియదనీ పరలోక సంబంధ విషయాలపైకన్నా ఇహలోక కోరికలు ఎక్కువైనవనీ అది తెలియజేస్తుంది. కాబట్టి ప్రతిదినం వాక్యపఠన, ధ్యానం కొరకై సమయాన్ని కేటాయించు. దేవుడు నిన్ను ఆశీర్వదిస్తాడు. నీ మనసులో శోధనలు తిష్టవేయడానికి వీలుండదు. నీవు వాటిని సులువుగా జయించగలవు.

- **దినమంతా దేవుని వాక్యమును ధ్యానించు, వాక్యములో నీ మనసును నూతనపర్చుకో.**

  యెహోషువ 1 : 8, కీర్తన 1 : 1-3, 63:6, రోమా 12 : 1-2 కొలస్సి 3 : 16.

- **దేవుని వాక్యంలో నిలిచి ఉండు, నిజమైన శిష్యుడుగా ఉండి స్వతంత్రుడుగా ఉండుము.**

  యోహాను 8 : 31-32, 15 : 7.

- **దేవుని వాక్యం పట్ల తీరని దాహం కలిగి ఉండు. అదే నీ సంతోషంగా ఎంచి దాన్ని అన్ని సంపదల కన్నా ఎక్కువగా ప్రేమించుము.**



కీర్తన 1 : 2, 19 : 7-11, 119 : 14, 16, 23, 47-48, 72, 92, 97, 127, 143, 174, కీర్తన 16 : 20, 1 పేతురు 2 : 2.

- **దేవుడు పాపంగా పరిగణించే వాటన్నిటిని ఎరిగి వాటికి దూరంగా ఉండేలా బైబిలు పఠించు.**

  నిర్గమ 20 : 3-17, 1 సమూయేలు 15 : 22-23, మత్తయి 5 : 21, 7 : 27, గలతి 5 : 19-21, ఎఫెస్సీ 4 : 25, 6 : 9, 2 తిమోతీ 3 : 16-17.

- **దేవుని వాక్యాన్ని కంఠస్థము చేయుము. దీనిద్వారా దేవుడు పాపంగా ఎంచే వాటిని తెలుసుకొని వాటిని తప్పించుకోగలవు.**

  కీర్తన 119 : 9-11, సామెతలు 6 : 23-24, మత్తయి 5 : 22-28, 6 : 24-25, 15 : 18-19, ఎఫెస్సీ 4 : 25-32, 5 : 15-18, 1 థెస్సలోని 4 : 3-7, 1 తిమోతీ 6 :10, 17, యాకోబు 3 : 16, 4 : 1-4, 1 యోహాను 2 : 15-17.

- **వివేకము, జ్ఞానము, ఎరుక, బుద్ధి మరి ముఖ్యంగా ఆయన చిత్తమును గ్రహించేలా దేవుని వాక్యాన్ని ధ్యానించు.**

  సామెతలు 1 : 7, 2 : 1-5, 23, ఫిలిప్పీ 1 : 9-11, కొలొస్స 1 : 9 -12.

- **దేవునీ ఆయన వాక్యాన్ని విశ్వసించుము!**

  సామెతలు 3 : 5-6, 16; 20, 30 : 5, మార్కు 11 : 22-24, యోహాను 14 :1, హెబ్రీయు 10 : 38, 11 : 6.

5. ప్రభువు పట్ల నీ గాఢమైన ప్రేమను తిరిగి వెలిగించుము.

**"నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెననునదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ". మత్తయి 22 : 37-38.**

శోధనను జయించుటలోని మన ధ్యేయమేమంటే, ప్రభువుపై మనకున్న ప్రేమ మనలను పురికొల్పడమే కాని పట్టుబడుతాము లేదా శిక్షించబడతామనే భయం కాదు. దేవున్ని ప్రేమించుటయే ఒక గొప్ప ఆజ్ఞ. ప్రభువుపై మన ప్రేమ ఎదిగే కొలదీ లోకం మీదా మన శరీరం మీదా వున్న ప్రేమ తగ్గిపోతుంది. ఇందులో ఆయన నామం గురించిన చింత మన పాపం ద్వారా ఆయనను అగౌరవపర్చకుండా ఉండడం, ఆత్మపరంగా బలంగా వుండి ఆయన పనికొరకు సిద్ధంగా వుండాలనే ఆశ ఇమిడి వున్నాయి. మన పొరుగువారిని మనవలే ప్రేమించి, దేవుని పిలుపుకు తగినట్టు వాళ్లని ప్రేమిస్తే, మనం

వారి యెడల పాపం చేయుము.

ఒకరి యెడల ప్రేమ కలిగి వుంటే, వారి పట్ల కోపంతో సహనం లేకుండా ఎలా ప్రవర్తించగలం? మొదట మనం ఒకని నిత్యగమ్యం కోసం శ్రద్ధ కలిగి ఉంటే అతన్ని ఎలా వాంఛించగలం? మన కోరికలతో నిండి ఉంటే ఆత్మలకు కీడు కలుగుతుందని ఎరిగి మనం కోరికకు ఎలా లొంగగలం? వాంఛ ప్రేమకు వ్యతిరేకమైనది. అది అత్యధికమైన స్వార్ధానికి కేంద్రం. మనలను సృష్టించి మన కోసం తన సమస్తాన్ని అప్పగించిన వానిని ప్రేమించి ఆయనను సంతోషపర్చాలనే కోరికతో మనం నిత్యం పాపపు ఆకర్షణలను తిరస్కరిస్తే, అప్పుడు పాపమునకు వ్యతిరేకంగా చేసే పోరాటంలో మనం పురోగతి సాధించినట్లే.

- **నీ పూర్ణహృదయంతో, పూర్ణాత్మతో, పూర్ణ మనసుతో, మరియు పూర్ణశక్తితో ప్రభువును ప్రేమించుము.**

  ద్వితి.కాండ. 6 : 5, కీర్తన 31 : 23, మత్తయి 22 : 35-40.

- **యెహోవాను బట్టి సంతోషించుము. ఆయన సంతోషానికి నీవు కారకుడుగా ఉండు. ఆయన హృదయానుసారుడైన వానిగా ఉండుము.**

  1 సమూయేలు 13 : 14, కీర్తన 37 : 4, 42 : 1 -2, యోహాను 8 : 29, అపో. కార్య 13 :22, 2 కొరింథీ 5 : 9, ఎఫెసీ 5 : 10, కొలొస్స 1 : 9-10, 1 యోహాను 3 : 22.

- **నీ హృదయమును పరిశుద్ధ పర్చుకొనుము. ద్వంద్వ మనస్కుడవైయుండకు, ధనాశ, లోకాశలను పెరికివేయుము.**

  సామెతలు 23 : 4 -5, 28 : 22, మత్తయి 6 : 19-24, 1 తిమోతి 6 : 9-19, హెబ్రీ 13 : 5, యాకోబు 1 : 5-8, 4 : 4, 8 -5, 1 యోహాను 2 : 15 - 17.

- **భూలోకంలో ఉన్న వాటిపై కాక, యేసుపైనను ఆయన ప్రత్యక్షత పైనను నిరీక్షణను నిలుపుము.**

  1 తిమోతి 6 : 17-19, 2 తిమోతి 4 : 8, హెబ్రీ 12 : 1-2, 1 పేతురు 1 : 13, 1 యోహాను 3 : 3.

- **దేవుని వెదకుటకు నీ హృదయాన్ని స్థిరపర్చుకో.**

  ద్వితియో 4 : 29-31, 2 దిన వృ. 12 : 14, కీర్తన 27 : 8, 34 : 10, 119 :2, యెషయా 55 : 6.



- **దేవుని వాక్యమునకు లోబడి, ఆయనపై నీకున్న ప్రేమను ప్రదర్శించు, నీ మొదటి ప్రేమను విడువకుము.**

  ద్వితి కాం. 10 : 12 - 13, 11 : 1, 30 : 15 - 16, 1 సమూయేలు 15 : 22-23, యోహాను 14 : 15, 21, 23, 1 యోహాను 2 : 4 - 6, 3 : 22- 24 ప్రకటన 2 : 4.

- **సహోదరులను ప్రేమించుట ద్వారా దేవునిపై నీకున్న ప్రేమను వ్యక్తపరుచుము.**

  యోహాను 15 : 12, 1 యోహాను 3 : 10 - 18, 23, 4 : 7, 19 - 21.

6. **సజీవయాగముగా నిన్ను నీవె దేవునికి పునఃప్రతిష్ఠించుకొనుము.**

"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది". (రోమా 12 : 1)

కొన్నిసార్లు మన ఆధీనంలోనే మనమున్నామనీ, మనం ఏం చేయాలో అది మనకు తెలుసనీ అనుకొనుట ద్వారా పాపం చేస్తుంటాము. మనం ప్రభువుకు సంపూర్ణంగా అప్పగించుకోనందున, తప్పిదములు చేస్తూ పాపం చేస్తాము. సజీవయాగంగా - అంటే దేవుని కోసం వదలుకోని కొన్నిటిని దేవునికి అప్పగించుకోటానికే మనం పిలువబడినాము. దీని అర్థం ఏమంటే, మన ప్రణాళికలు కోరికలు, ఆశ, ఆసక్తి, ప్రతీ లక్ష్యం, ఆసక్తి దేవునికి అప్పగించుకోవాలి.

"మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో అక్కడ అల్లరియు ప్రతి నీచ కార్యమును ఉండును". (యాకోబు 3 : 13 -16) అయినా మనం యథార్థంగా ఉంటే, మనం చేసే పనులు ఎందుకు చేస్తున్నామో అది చేయుటకు ఏది మనలను ప్రోత్సహిస్తుందో అని మనలను మనమే ప్రశ్నించుకొంటే, దానికి సమాధానం మన స్వార్థపూరిత కోరికలేనని కనుగొనగలము. అయినా మరల మరల మనం పడిపోవుటకు యిదే కారణం. శోధనను జయించుటలో తరువాతి మెట్టు నిన్ను నీవు దేవునికి బలిగా తలంచుట, అంటే సొంత కోరికలకు లక్ష్యాలకు మరణించి, యేసుక్రీస్తును వెంబడించుటకు అనుదినం నీ సిలువను ఎత్తుకొనుట. ఆయన నడిపింపు విని ఆయన కోరినది చేయుము. స్వతంత్రులైన వారు ఎవరూ లేరు, నీవు నీతికి లేదా పాపానికి దాసుడవు. క్రీస్తుకు ఆయన పరిచర్యకు నీ జీవితాన్ని పునః ప్రతిష్ఠించుకొనుట ద్వారా, స్వార్థపూరిత కోరికలు, స్వార్థం కారణంగా చేసే పాపాలను జయించే సహాయం పొందగలవు. అది నీ గురించి కాదు అంతా క్రీస్తు గురించే.

- **నీ అవయవములను నీతిసాధనములుగా దేవునికి సమర్పించుకొనుము.**

    రోమా 6 : 12 - 14, 12 : 1 -2.

- **నీ ఇష్టప్రకారముగా చేయుటకు స్వతంత్రత లేదని, నీవు దేవునికి దాసుడవని ఎంచుకొనుము.**

    రోమా 6 : 15 - 20, గలతీ 5 : 17.

- **దేవుని చిత్తం జరిగించడానికి, ఆయనను తెలుసుకోడానికి మనస్ఫూర్తిగా నిన్ను నీవే సమర్పించుకొనుము.**

    కీర్తన 40 : 8, హెబ్రీ 10 : 7, 36, యాకోబు 4 : 7-8, 1 పేతురు 2 : 15

- **నీ స్వంత కోరికల కంటే పైగా క్రీస్తు చిత్తాన్ని ఉంచుము.**

    ఫిలిప్పీ 2 : 20 - 21.

- **మొదట ఆయన రాజ్యాన్ని, నీతిని జాగ్రత్తగా వెదకుము.**

    కీర్తన 119 : 4, మత్తయి 6 : 33, 2 పేతురు 1 : 5 - 11.

- **యేసుక్రీస్తును సంతోషపర్చుటే నీ కోరికగా చేసుకొని నమ్మకమైన దాసుడుగా ఉండుము.**

    మత్తయి 24 : 45 - 51, యోహాను 8 : 29, 2 కొరింథీ 5 : 9 -10, కొలొస్స 1 : 10, 1 యోహాను 3 : 22.

- **దేవుని రాజ్యం కోసం నిన్న నీవే వ్యయపర్చుకొని, మంచి పోరాటము పోరాడుము.**

    2 తిమోతీ 4 : 6 - 7.

7. **ఆత్మ నింపుదలను తిరిగి పొందుకొనుము.**

**"మరియు మద్యముతో మత్తులై యుండుకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు, అయితే ఆత్మపూర్ణులై యుండుడి". ఎఫెసీ 5 : 18.**

ఆయన లేకుండా మనమేమి చేయలేమని యేసు చెప్పెను. (యోహాను 15 : 5). పరిశుద్ధాత్మ ప్రతి క్రైస్తవునిలోను క్రీస్తు శరీరంలోను నివసించునట్లు దేవుడు సంకల్పించాడు. ఈ భాగాన్ని పాత నిబంధన పరిశుద్ధులు పొందలేకపోయారు. మనము ఆయనతో నడిచి ఆయనను ఎరిగి, ఆయన చిత్తానికి విధేయులమగునట్లు దేవుడు నమ్మశక్యముగాని వనరులను కల్పించాడు. పాత నిబంధనలో పాపం చేసిన కొందరు వ్యక్తులను చూచి, వారిది గ్రహించవలసింది, ఇలా చేయవలసింది అని మనం అనవచ్చు. అయితే వారికన్న మనమెంతో మంచి స్థితిలో వున్నాము, వారికన్న మనకెన్నో విషయాలు బాగుగా తెలుసు, వారికన్న మనకు మంచి వనరులున్నాయి, అయినా మనము అలాంటి విషయాలలోనే విఫలమౌతున్నాము! వారికన్నా ఎక్కువ జ్ఞానం, సమాచారం, ఎక్కువ లేఖనాలు అనుసరించుటకు ఎక్కువ మాదిరి పరిశుద్ధాత్మని నింపుదలకు మార్గాలు మనకు ఉన్నందున దేవుడు మనకు మరింత కఠినంగా తీర్పు తీర్చవచ్చును. శోధనలు జయించి క్రీస్తు కోసం జీవించకుండా వుండుటకు మనకు సాకులు చెప్పే వీలు లేదు. మనం స్వంత ప్రయత్నాలు చేయక, పరిశుద్ధాత్మని నడుపుదల శక్తి కోసం ఆయనపై ఆధారపడుట నేర్చుకోవాలి. అది మనం తప్పక చేయాలి. మనము ఆత్మ చేత నింపబడినపుడు పాపం చేయము. ఒకవేళ మనం పాపం చేయాలని ఎంచుకొంటే, మనలో నివసించే ఆత్మను ఆర్పే వారమై ఆయనతో సన్నిహిత సంబంధాన్ని నడిపింపును పొందలేకపోతాము. ప్రతిరోజు దేవుని పరిపూర్ణ నింపుదల కోసం ప్రార్థించు. శరీరాన్ని అనుసరించక, యేసుక్రీస్తు ప్రభువును ధరించుకొనుము. (రోమా 13 : 14) "ఆత్మానుసారంగా నడుచుకొనుడి అపుడు శరీరేచ్ఛను నెరవేర్చరు". (గలతీ 5 : 16) పాపమును జయించుటకు యింతకన్నా వేరు గొప్ప శక్తి లేదు.

- **క్రీస్తులో నిలిచియుండు.**

    యోహాను 15 : 1-8, 1 యోహాను 2 : 6, 28, 23 - 24, 4 : 11-16.

- **నీ మనసును నూతన పర్చుట ద్వారా రూపాంతరము చెందుము.**

    రోమా 12 : 1 -2, ఎఫెస్సీ 4 : 23.

- **సంతోషించి, కృతజ్ఞత కలిగి ఉండుడి, మీ సహనమును ప్రదర్శించండి.**

    ఫిలిప్పీ 4 : 4 - 5, కొలొస్స 3 : 15 - 17.

- **ప్రతి విషయంలో పరిపూర్ణత, క్రీస్తు పోలిక కలిగి వుండేలా ప్రయత్నించండి. మీ ప్రవర్తన అంతటిలో పరిశుద్ధత కలిగి ఉండుడి.**

    మత్తయి 5 : 48, ఎఫెస్సీ 5 : 1, కొలొస్స 1 : 28, 1 పేతురు 1 : 14 - 16.

- **అనుదినం పాత వాటిని తొలగించి నూతనమైన వాటిని ధరించుకోవడం నేర్చుకోండి.**

    రోమా 13 : 14, 2 కొరింథీ 5 : 17, గలతీ 5 : 24, ఎఫెస్సీ 4 : 22 - 24, కొలొస్స 3 : 9 - 10.

- **అనుదినం యవనేచ్ఛల నుండి పవిత్రపర్చుకొనుట నేర్చుకొనుడి.**

    2 కొరింథీ 7 : 1, 2 తిమోతి 2 : 21 - 22, యాకోబు 4 : 8, 1 పేతురు 2 : 11.

- **నీ మాటలను అదుపులో ఉంచుకొని, నాలుకకు కళ్లెం వేయుము.**

  సామెతలు 10 : 19, 17; 27 - 28, 18 : 6-8, 19 - 21, 20 : 25, 29 : 20, ఎఫెస్సీ 5 : 4, యాకోబు 1 : 19, 3 : 2 - 12.

- **కోపమును అదుపులో నుంచుకొనుటకు నేర్చుకొనుము.**

  సామెతలు 14 : 29, 16-32, 19 : 11, ఎఫెస్సీ 4:26-27,యాకోబు 1 : 19-20

- **ఆత్మను దుఃఖపర్చకుడి, ఆర్పకుడి.**

  ఎఫెస్సీ 4 : 30, 1 థెస్సలో 5 : 19.

- **జ్ఞానులవలే నడుచుకొనుచూ, అవివేకులుకాక, ప్రభువు చిత్తమేమిటో గ్రహించుకొనుడి.**

  ఎఫెస్సీ 5 : 17, 1 థెస్స 5 : 6-8.

- **క్రీస్తుకు తగినట్లుగా ఆత్మానుసారంగా నడుచుకొనుడి అప్పుడు మీరు శరీరేచ్ఛలను నెరవేర్చరు.**

  గలతీ 5 : 16-26, ఎఫెస్సీ 4 : 1-3, 5 : 18, కొలొస్స 1 : 9 -10.

8. **దేవుని పరిచర్యకు సంపూర్ణ విధేయతతో నిన్ను నీవే తిరిగి సమర్పించుకొనుము.**

**"మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు". (యోహాను 14 : 15)**
ఒకసారి మన శరీరాలు దేవునికి అర్పించుకొని, సజీవయాగంగా సమర్పించుకొంటే, మన చిత్తానికి పైగా క్రీస్తు చిత్తాన్ని పెడితే, ఆత్మ పూర్ణులై యుంటే, అప్పుడు మనం దేవుని కార్యం కోసం సంపూర్ణంగా సిద్ధపడినామని గుర్తు. దేవుని కార్యాలు మనకో గమ్యాన్నిచ్చి మన పరిస్థితుల నుంచి మనలను పైకి లేవనెత్తుతుంది. అది స్వంత విషయాలపైనున్న మన దృష్టిని తొలగిస్తుంది. పాపం, స్వార్థం, సోమరితనం ఇహలోక ఆశలను అణచివేస్తుంది. మనం దేవుని కార్యాలతో మరింత నిమగ్నమై వున్నపుడు మనకు పరలోకంలో బహుమానం దొరకడమే కాక, యీ భూలోకంలో దేవుని రాజ్యాన్ని కడుతూంటే, పాపానికి పురికొల్పే పనులకు తక్కువ సమయం చిక్కుతుంది. అప్పుడు మనం దేవుని అగౌరవపర్చే కార్యాలు చేయకుండా ఆయనను ఘనపర్చేటందుకు ఆలోచిస్తాము. ఏదిఏమైనా మీరు ఆత్మలో పరిచర్య చేసేలా చూచుకోండి. అనుదినం క్రీస్తులో వుండి ఆయన మాటలో నూతనపర్చుకోడానికి ప్రయాసపడండి. శరీరానుసారంగా దేవుని సేవించుట వలన వాదములు, కోపము, మనసు గాయపడడం జరుగుతుంది. సంఘంలో యిదంతా అనవసరం. మనమేమి చేయడానికి పిలవబడినామో అదే చేస్తూ



ఆత్మీయ శక్తి చేత సరియైన దృక్పథము కలిగి ఉండడం, ప్రతిరోజు శోధనను జయించడానికి మరో మార్గం.

- **అధికంగా ఫలించి తండ్రిని మహిమపర్చుటకు సిద్ధపడు.**

  మార్కు 4 : 20, యోహాను 15 : 8, కొలొస్స 1 : 10.

- **తప్పిపోయిన వారితో సువార్తను పంచుకొనుటకు నిర్ణయించుకో.**

  సామెత 3 : 6, 11 : 30, ఎఫెస్సీ 6 : 15, కొలొస్స 4 : 3-6, 1 పేతురు 3 : 15 - 16.

- **పరిచర్య చేయించుకొనుటకు కాక పరిచర్య చేయుటకు నిశ్చయించుకో.**

  మత్త 7 : 24 - 27, యాకోబు 1 : 22 - 25, 1 యోహాను 2 : 4 -6, 3 : 18.

- **అనుదినము నిన్ను నీవు ఉపేక్షించుకొని, అహాన్ని చంపి సిలువను ఎత్తుకో.**

  మార్కు 8 : 34 - 38, యోహాను 12 : 24 - 26, గలతీ 2 : 20.

- **సమయమును సద్వినియోగపర్చుకొని, నీ దినములు లెక్కించుకో.**

  కీర్తన 90 : 12, ఎఫెస్సీ 5 : 15 - 17.

- **క్రియలోను, సత్యములోను సహోదరులను, అందరినీ గాఢంగా ప్రేమించు.**

  లూకా 10 : 25-27, రోమా 12 : 9-13, యాకోబు 1 : 26-27. 1 పేతురు 4 :8, 1 యోహాను 3 : 10-18.

- **సంఘ పరిచర్యలో నీ తలాంతులను వినియోగించు, మంచి క్రియలు చేయడానికి ఆసక్తి కలిగి ఉండు.**

  రోమా 12 : 3 - 8, తీతు 2 : 11-14, హెబ్రీ 6 : 11-12,1 పేతురు 3 : 13, 4 : 10 - 11.

- **ఏదైనా పనిచేయడానికి ముందు ఆలోచించి, ప్రార్థించి దైవిక సలహాను పొందు.**

  సామెతలు 19 : 2, 21 : 5.

9. **శోధన నెదుర్కొనుటకు సిద్ధంగా ఉండుము.**

"ఒకవేళ ఇతరులకు ప్రకటించి, తరువాత నేనే భ్రష్టుడనైపోదునేమో అని నా శరీరమును నలుగగొట్టి దానిని లోబరుచుకొనుచున్నాను". (1 కొరింథీ 9 : 27)
శోధన గురించి మనము ఆశ్చర్యపడనవసరము లేదు. అది ఎప్పుడైనా రావచ్చునని కనిపెట్టాలి. ఆ పోరాటం కోసం అనుదినం సిద్ధపడుతూ ఉండాలి. ముందరపోయి దుష్ఫలితాలను పొందే కన్నా చెడును చూసి దాగుటకు ప్రయత్నించాలి. ఉదాహరణకు ఒకవేళ నీవు కామపు తలంపులతో శోధింపబడితే, నీవు ఒక సినిమాకు వెళ్లినా, అశ్లీలమైన

పత్రికలు చూసినా నీవు శోధనలో పడతావని తెలుసుకో. ఆ దృశ్యాలు నీ మనసులో ఉండి చాలా కాలం నీవా శోధనతో పోరాడవలసి వస్తుంది. అశ్లీల దృశ్యాలతో వున్న సమస్య యిదే. ఆ దృశ్యాలు మన మనసులో రోజులు, వారాలు లేదా కొన్నేళ్ల తరబడి మనసులో ఉంటూ ప్రతిరోజు తొట్రుపడేలా చేస్తుంది. ప్రారంభంలోనే వాటిపైపు చూడకుండా వాటిని అప్పుడే అణచివేయాలి. అవినీతికరమైన దృశ్యాలు, ప్రవర్తన వుంటుందనే అనుమానమున్న సినిమాలను లేదా టీ.వి.లను చూడకుండా వుండుట మంచిది. అశ్లీలతను అనైతికతను తెలిపే కార్యక్రమాలను, సినిమాలను మానుకోవాలి. సినిమాకు వెళ్లకముందే అదెలాంటితో తెలుసుకోవాలి. మిమ్మును లేదా మీ పిల్లలను దిగజారే కార్యక్రమాలు టీ.వి.లో వచ్చినపుడు వాటిని కట్టిపెట్టేందుకు సిద్ధంగా వుండాలి. ఒకవేళ నీవు మత్తు పదార్థాలతో శోధింపబడితే, యిలాంటి పద్ధతులనే అనుసరించి శోధనను జయించవచ్చును. నీవు ఎలా, ఎప్పుడు శోధింపబడుతావో ముందుగానే తెలుసుకొని వాటికి దూరంగా వుండడానికై ప్రణాళికలు సిద్ధపర్చుకోవాలి. "నీ హృదయంలో నుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటే ముఖ్యంగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము" (సామెత 4 : 23)

- **దేవుని సర్వాంగ కవచాన్ని ధరించుకొనుము. యుద్ధమునకై సిద్ధపడుము.**

  ఎఫెసీ 6 : 10 - 17, రోమా 13 : 12.

- **నీ హృదయమును భద్రంగా కాపాడుకో, ఎందుకంటే దాని నుండి జీవధారలు బయలుదేరుతాయి.**

  సామెత 4 : 23.

- **కీడును చూసి దాని నుండి నీవు దాగుకోవాలి.**

  సామెత 22 : 3, 27 : 12.

- **మనసును, శరీరమును క్రమశిక్షణలో పెట్టే అలవాట్లను అలవర్చుకొనుము. గెలుపొందునట్లు నీవు పరుగెత్తాలి.**

  1 కొరింథీ 9 : 24 - 27.

- **శోధన వస్తుందని ముందుగానే ఊహించి, నిత్యము సంసిద్ధంగా వుండాలి. శోధనను ఎదిరించడానికి ప్రతి ఉదయం సిద్ధపడాలి.**

  మత్తయి 6 : 13, ఎఫెసీ 6 : 18, 1 పేతురు 5 : 8.

- **శోధనపై విజయాన్ని పొందుటకు ముందుగానే ప్రణాళికను సిద్ధపర్చుకో. శోధనను ముందుగానే ఊహించి, ఎదిరించి, పాపముతో వద్దు అని చెప్పు. క్రీస్తువలే ప్రత్యుత్తరమివ్వ డానికి అభ్యసించు.**



యోబు 31 : 1, కీర్తన 77 : 3, 39 : 1, 50 : 14, 76 : 11, 119; 57 - 59, దానియేలు 1 : 8.

- **పాపమును తప్పించుకొనుటకు శరీర శ్రమను అనుభవించుటకు ప్రతి విధమైన పనికి సిద్ధంగా ఉండుము.**

  యోబు 13 : 15, హెబ్రీ 12 : 4, 1 పేతురు 4 : 1 - 2.

10. **ప్రభువు యందు మౌనముగా వుండి, ఆయన కొరకు కనిపెట్టుకొనుము, సంపూర్ణంగా ఆయనను నమ్ముకొనుము.**

"నీ మార్గమును యెహోవాకు అప్పగించుము, నీవు ఆయనను నమ్ముకొనుము ఆయనే నీ కార్యము నెరవేర్చును ... యెహోవా యెదుట మౌనముగా నుండి ఆయన కొరకు కనిపెట్టుము". (కీర్తన 37 : 57)

ఒకానొక విషయమును గూర్చి అసహనంగా వుండుట వల్ల లేదా ఒకరు మారాలని కోరడం వల్లా, లేదా జరగని ఒక విషయాన్ని వదిలిపెట్టక అది తప్పక జరిగి తీరాలని ప్రయత్నించడం మనం ఎన్నిసార్లు పాపం చేయలేదు? మనము ఆశించినదే, ఆశించిన సమయానికి జరగాలని ఆశిస్తాము, యీ వైఖరి పాపం చేయడానికి మనలను సులువుగా నడిపిస్తుంది. ఇది స్వార్థంతో కూడిన, అసహనమును కనపర్చే వైఖరి. సమూయేలు కొరకు వేచి చూచుటకు అసహనంగా వున్నందున సౌలు తన రాజ్యాన్ని పోగొట్టుకున్నాడు. (1 సమూయేలు 13 :1-14) మనం దేవుని నమ్మి విషయాలను ఆయనకే వదిలేయాలని దేవుడు మనలను కోరుతున్నాడు. కాబట్టి మనం బలహీనతలలో ఆయన శక్తి సంపూర్తి చేయనీయాలి. శారీరక బలహీనత లేదా మన చుట్టు జరిగే విషయాలు లేదా పరిస్థితులను అదుపులో పెట్టలేని బలహీనత గురించి పౌలు మాట్లాడుతున్నాడు, గాని ఆత్మ సంబంధమైన బలహీనత లేదా విశ్వాసంలో బలహీనత లేదా దేవుని ఆజ్ఞలకు అవిధేయత చూపుటయనే బలహీనత గూర్చి అతడు మాట్లాడుట లేదు. అసహనం, బలవంతంగా పనులు చేయుట లేదా ఇతరులచే చేయించుట అనే శోధనను జయించుట మనం నేర్చుకోవాలి. ఇతరుల యిష్టాయిష్టాలను, ప్రవర్తనలను మనం అదుపులో వుంచలేము. మనలను మనమే అదుపులో వుంచుకొనుట కష్టతరం. మనం అదుపులో వుండి, దేవుని యెదుట ఎంత విధేయతతో వుండాలో అంతగా విధేయత చూపితే, అప్పుడు మనలోను మన చుట్టూ వున్న వారిలోను మార్పును గమనించగలము. దేవుని శక్తి పనిచేయడం వల్ల మనం ఎప్పుడు చేయలేని శాశ్వతమైన గొప్ప కార్యాలు జరుగుట మనం చూస్తాము.

- ప్రతి భారములు, చింతలు, ఆశాభంగములను చికాకులను దేవునికి అప్పగించుము.

  యోబు 13 : 15, కీర్తన 25 : 15, 46 : 10, యెషయా 30 : 15, మత్తయి 11 : 28 - 30, 1 పేతురు 5 : 6 - 7.

- దేవుడు పనిచేసేవరకూ కనిపెట్టుము. దేవుని నిర్ణీత సమయం కొరకు కనిపెట్టుము.

  కీర్తన 27 : 14, 37 : 5 - 7, 40 : 1 - 2, 62 : 5, 130 : 5 - 16, 147 : 11, సామెతలు 3 : 5 - 6, యెషయ 40 : 31.

- చింత, ఆతురత కోపోద్రేకములను వదలుకొనుము.

  కీర్తన 37 : 7 - 8, 42 : 5 - 11, మత్తయి 6 : 25 - 34, ఫిలిప్పీ 4 : 6 - 7.

- నీ బలహీనతల ద్వారా దేవుని శక్తి సంపూర్ణమై అది తెలియబడనీయుము.

  1 కొరింథీ 1 : 25, 2 కొరింథీ 12 : 7 - 10.

- నీ క్లిష్ట పరిస్థితుల ద్వారా ఆయన నీకు నేర్పే విషయాలకై సంతోషించుము.

  ఫిలిప్పీ 4 : 4, 12 - 13, యాకోబు 1 : 12, 1 పేతురు 1 : 6 - 9.

- దేవుడే నీ బలమనీ, ఆయనే నీ గర్వకారణమని గుర్తించుము.

  1 సమూయేలు 17 : 37, 45 - 47, కీర్తన 20 : 5 - 7, 34 : 1 - 3, 44 : 8, 46 : 1, సామెతలు 3 : 5 - 6, యిర్మియా 9 : 23 - 24.

- ఏ విధంగానూ ఎదిరించవద్దు, పగ తీర్చుకొనవద్దు.

  సామెతలు 20 : 22, 24 : 29, రోమా 12 : 17 -21.

11. బాధ్యత గల భాగస్వామిని పదవిలో చేర్చుకొనుము.

"ఇనుము చేత ఇనుము పదునగును. అట్లే ఒకడు తన చెలికానికి వివేకము పుట్టించును". (సామెతలు 27 : 17)

బాధ్యత గల భాగస్వామి అంటే, మనం క్రమంగా అతన్ని కలుస్తూ, అతన్ని వ్యక్తిగతంగా తెలుసుకొని అతనితో కలిసి ప్రార్థించి, మన అవసరతలు జయాపజయాలను పంచుకొనే వ్యక్తి. ముఖ్యంగా పురుషులకు బాధ్యత గల భాగస్వామి అవసరం ఎంతో వుంది. అతడు నీవు నమ్మగలిగినవాడు నీ అభిప్రాయాలతో ఏకీభవించేవాడు, నీవు తరచుగా లేదా వారానికొకసారైనా కలిసేవాడై యుండాలి. ఇలాంటి కూడికల్లో పంచుకున్న వ్యక్తిగత విషయాలు రహస్యంగా వుంచాలి. ఎందుకంటే, ఒకసారి ఆ నమ్మకం పోతే ఆ కూడిక ద్వారా కలిగే మేలు తగ్గిపోతుంది. ఎక్కువ సమయం ప్రార్థనకే కేటాయించాలి. ఒకరికోసం ఒకరు, సంఘ, సమాజ, దేశ అవసరతల కొరకై ప్రార్థించాలి. శోధనను జయించే



పోరాటంలో బాధ్యత గల భాగస్వామి మన కోసం ప్రార్థిస్తూ వుంటాడు. ఒకరిని క్రమంగా కలుసుకునే ప్రయత్నం చేయడానికి యిదొక్కటే చాలు. రెండవదిగా, బాధ్యత గల భాగస్వామి మనమెలా వున్నామని ప్రశ్నిస్తే, శోధనను జయించలేకపోయామని చెప్పుటకు మనకెంతో కష్టంగా అవమానకరంగా వుంటుంది, కనుక మనం శోధన జయించడానికి చాలా కష్టపడి పోరాటం సాగిస్తాము. బాధ్యత గల భాగస్వామిని కనుగొని వారితో సమయం గడపండి. మీరు కలిసి ప్రార్థనలో ఎంత సమయం గడిపితే, శోధనను జయించుటలో అంతగా మీరు అభివృద్ధి పొందుతారు.

- ఒకరితో ఒకరు పాపములు ఒప్పుకొని ప్రార్థించండి.

  యాకోబు 5 : 16.

- ఇతరులను ప్రోత్సహించుటకు, పదును చేయుటకు ప్రయత్నించు.

  సామెతలు 27 : 17, కొలొస్స 3 : 16.

- ఇతరుల గద్దింపులను, ఉపదేశాలను పొందుము.

  కీర్తన 14 : 15, సామెతలు 27 : 6, 9, 28 : 23.

- ఇతర విశ్వాసుల నుండి దూరంగా లేదా ఒంటరిగా వెళ్లకు.

  హెబ్రీ 3 : 13, 10 : 24 - 25.

- దైవిక జ్ఞానమును హితబోధను తిరస్కరించక, దానిని వెదకి పొందుము.

  కీర్తన 32 : 8, సామెతలు 4 : 1 - 22, 5 : 12 - 14, 11 : 14, 12 : 15, 13 : 10, 15 : 22, 19 : 20 - 21, 24 : 6, 27 : 9.

- శోధనలో పడిపోయిన వారికి చేయూతనిస్తూ, నీవు శోధింపబడకుండునట్లు జాగ్రత్తగా ఉండుము.

  గలతి 6 : 1.

12. ఎడతెగని ప్రార్థనతో ఆత్మరక్షణను తిరిగి బలపర్చుకొనుము.

"శోధనలోకి మమ్మును తేక దుష్టుని నుండి తప్పించుము". (మత్తయి 6 : 13)

మనము విసుకక ఎల్లప్పుడు ప్రార్థన చేయవలెనని యేసు ఆజ్ఞాపించాడు. (లూకా 18 : 1) కీడు నుండి తప్పించి, శోధనకు దూరంగా తీసుకుపొమ్మని దేవుని ప్రార్థించమని కూడ ఆయన తన శిష్యులకు నేర్పాడు. మన జీవితంలో పాపాన్ని జయించుటకు మనం ప్రతిదినం చేసే ప్రయత్నాలలో యిది చివరి మెట్టై వుండాలి. పాపం నుండి తప్పించమనీ, పడిపోకుండా కాపాడమనీ, ప్రతిరోజు మనం దేవుని ప్రార్థించాలి. ఉదయం ఆయన సహాయం కొరకై, జ్ఞానం, మంచి చేయుటకు సమర్పణ, నష్టం, నాశనం, బాధ, అపరాధభావం మరియు మరణం నుండి తప్పించమని, వాటిచే

శోధింపబడకుండా చేయమనీ ప్రార్థించడం ఒక అలవాటుగా చేసుకోవాలి. ప్రతిరోజు ప్రారంభంలో అది ఒక సంతోషభరితమైన, శాంతికరమైన, పాపము నుండి విడుదల ఆత్మలో నడిచే దినంగా వుండాలని దేవుణ్ణి వేడుకోవాలి. దేవుడు ఈ మనిషిని ఘనపర్చి నీ చుట్టు కంచె వేస్తాడు. శోధన దరిచేరకుండా మరొక రక్షణ గీతను ఏర్పాటు చేస్తాడు. నీవు విడుదల కొరకై ముందుగానే ప్రార్థించినా నీవు శోధింపబడవచ్చు, అయితే దానికి నీవు ఆశ్చర్యపోనవసరం లేదు, ఎందుకంటే, దాన్ని తప్పించుకొనే అనేక మార్గాలు నీవు వెంటనే చూస్తావు. నీ మనసులో అప్పుడే విజయుడవుతావు, దేవుని సహాయంతో, యుద్ధరంగంలో నీకు అన్ని ప్రయోజనకరంగా వుంటాయి. నీకు మరి ఎక్కువ శక్తి బలము కలిగి "శోధించబడినపుడు ఎదిరించు" అనే తరువాతి భాగంలోని పండ్రెండు మెట్లను వినియోగించగలవు.

- **శోధన నుండి విడుదల, కాపుదల కొరకై అనుదినము ప్రార్థించు**

  కీర్తన 17 : 6-9, 32 : 6-8, 119:10, 133, 145-147, 141 : 8 - 10, మత్తయి 6 : 13, 26 : 41.
- **మాట చేత కాని క్రియ చేత కాని నీవు పాపం చేయకుండునట్లు దేవుని ప్రార్థించు.**

  కీర్తన 141 : 3 - 4.
- **నీ పాపములను కనిపించని డాగులను తెలుసుకొనే శక్తి కోసం ప్రార్థించు.**

  కీర్తన 19 : 12-13, 139 : 23 - 24.
- **శోధనపై సంపూర్ణమైన విజయం కొరకు ప్రార్థించు. వాక్యమును నీ హృదయంలో వుంచుకొనునట్లు ప్రార్థించు. ఇహలోక వ్యామోహాలపై, ఆత్మకు వ్యతిరేకంగా పోరాడే పోరాటాలపై విజయం పొందునట్లు ప్రార్థించు.**

  కీర్తన 119 : 4, 29, 36-37, 58, మత్తయి 7 : 7-11, 1 కొరింథీ 10 : 13, 1 పేతురు 2 : 11, 2 పేతురు 1 : 3 - 11.
- **ఇతరుల కాపుదల కొరకై ప్రార్థించు.**

  ఎఫెస్సీ 6 : 18, కొలొస్స 4 : 2, 1 పేతురు 5 : 8-9.
- **ఎడతెగక ప్రార్థించడం ఒక అలవాటుగా చేసికొనుము.**

  లూకా 18 : 1, ఎఫెస్సీ 6 : 18, 1 థెస్సలో 5 : 17.



# శోధన జయించుట

## అనుదిన విజయం కొరకు వాక్యానుసారమైన సూత్రములు

**బి. శోధన వచ్చినపుడు దానిని ఎదుర్కొనుము.**

శోధింపబడిన ప్రతిసారి దానిని జయించుటకు త్వరగాను నిశ్చయంగా ఎదిరించు.

"కాబట్టి దేవునికి లోబడి యుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు నీ యొద్ద నుండి పారిపోవును. దేవుని యొద్దకు రండి అప్పుడాయన మీ యొద్దకు వచ్చును. పాపులారా మీ చేతులను శుభ్రము చేసికొనుడి. ద్విమనస్కులారా మీ హృదయములను పరిశుద్ధపరచుకొనుడి". యాకోబు 4 : 7 - 8.

**1. శోధనను గుర్తించుము. పాపమంటే ఏమిటి, నీవెలా శోధింపబడతావు అనే విషయాల గురించి అజ్ఞానంగా ఉండకుము.**

"మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు, మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" గలతి 6 : 7.

శోధన జయించుటకు మొదటిమెట్టు దానిని గుర్తించుటే, క్రైస్తవులలో అనేకులు అలవాటుగా పాపాన్ని చేస్తుంటారు. లేదా వారు చేసేది పాపమని గ్రహించకుండా చేస్తారు. లేదా అశ్రద్ధలో పడి, మనస్సాక్షిని కోల్పోయి, ఆత్మను ఆర్పుతుందనీ అది పాపమనీ గుర్తించరు. "అందరూ పాపం చేస్తారు", "నేను నిస్సహాయుడను" "వారు అలా చేయించారు....", "దేవుడు అర్థం చేసుకుంటాడులే" "నాకు తెలియలేదు ....." అంటూ మనం ఎన్ని సాకులు చెప్పినా, ప్రతి పాపం గురించి, అనాలోచితంగా పలికిన ప్రతి మాటకు దేవుడు మనలను లెక్క అడుగుతాడు. (మత్తయి 12 : 36, 2 కొరింథీ 5 : 10) మనము పాపపు ప్రవర్తనను వెదకి పట్టుకొని దాన్ని సమూలంగా తొలగించుటకు కృషిచేయాలి. సాకులు నిర్లక్ష్యత గుర్తించాలి. దేవుడు ప్రేమయై యున్నాడు అన్నది నిజమే, అయితే మనము కూడా అన్ని విషయాలలో సంపూర్ణులంగా, పవిత్రులంగా ఉన్నతమైన ప్రమాణాలు కలిగి జీవించాలని ఆయన మనలను పిలుస్తున్నాడు. (మత్తయి 5 : 48) ఏదో ఒక భయంతో కాక మన జీవితంలో ఆయన పరిశుద్ధత కోసం నిజంగా కోరుకోవాలి. "భయముతోను, వణుకుతోను మీ స్వంత రక్షణను కొనసాగించుకొనుము". (ఫిలిప్పీ 2 : 12 - 13)

మనము ఎప్పుడు ఏ విధంగా శోధింపబడుతున్నామనే విషయమును గుర్తించే

స్థితికి చేరుకోవాలి. పాపం అంటే ఏమిటి, అది ఏ విధంగా ప్రవేశిస్తుందో మనం స్పష్టంగా తెలుసుకోవాలి. దీని ఉదాహరణ కోపపడుట, ప్రతి చిన్న విషయానికి చిరాకుపడి కోపం ప్రదర్శించి తరువాత నొప్పించే మాటలు పలుకుతూ, యేసుక్రీస్తు ఆత్మ కలిగిన వ్యక్తిలా కాక వేరుగా ప్రవర్తిస్తాము. లేదా సణగడం, ఫిర్యాదులు చేయడం, అసంతృప్తిలో జీవించడం చేస్తాము. వాస్తవానికి మనమెన్నో విషయాలలో మనమూహించిన దానికంటే ఎక్కువగా ఆశీర్వదించబడినందున అన్ని సమయాల్లో అన్ని విషయాల్లో కృతజ్ఞతతో వుండాలి. (1 థెస్సలో 5 : 16 - 18). మన కోపాన్ని అణచుకోకుండా వుంటే లేదా మనలో కృతజ్ఞత భావం లేకుండా వుంటే, వాటిని మనం గుర్తించి, పెకిలించి వేయాలి. ఇలాంటి ప్రవర్తనకు దారితీసే శోధనలు చెడుతలంపులను గుర్తించి వాటిని తీసివేయాలి.

ఉద్దేశ్యపూర్వకంగా లేదా ఉద్దేశం లేకుండానే, ఇతరులను పాపం చేయడానికి ప్రోత్సహించే పనులు మనం చేసి పాపంలో పడవచ్చు. కాబట్టి మన మాటలు, పనులు మరి ముఖ్యంగా యవనస్తులు బలహీనమైన విశ్వాసం గల వారిపై ఎలాంటి ప్రభావం చూపిస్తామోనని జాగ్రత్తగా ఉండాలి. మనం దాయాలని ప్రయత్నించే విషయాలు ఎప్పుడో ఒకసారి బయలుపడడం సాధారణంగా జరుగుతుంది. మనం చేసే పనులు ఎవరో ఒకరు ఏదో ఒక సమయంలో కనుగొంటారని గుర్తుంచుకోవాలి. మనం పాపంగా పరిగణించని కార్యాలు మనం చేస్తుంటే, మనలను అనుసరించే వారికది పాపం కావచ్చు. ఇలాచేసి ఇతరులు పడిపోవుటకు కారణమయ్యే పనులు చేయడం ద్వారా పాపం చేస్తుంటాము. కాబట్టి ఉన్నతమై ప్రమాణాలతో మన క్రియలన్నిటిని పరీక్షించుకోవాలి. శోధనను జయించడంలో మొదటి ప్రాధాన్యత ఏదంటే, శోధనను జయించడానికి పాపం అంటే ఏమిటో స్పష్టంగా తెలుసుకొనుటే.

- **దేవుడు పాపంగా పరిగణించే దానిని గుర్తించుటకు నేర్చుకొనుము.**

  నిర్గమ 20 : 1-17, 1 సమూ. 15 : 22-23, మత్తయి 5 : 21, 7 : 27, 15 : 18 - 20, రోమా 12 : 13, 1 కొరింథీ 10 : 6-14, 15 : 34, గలతీ 5 : 19-21-26, ఎఫెస్సీ 4 : 25, 5 : 18, కొలొస్స 3 : 5 - 25, 1 థెస్స 4 : 3 - 8, 5 : 14 - 22, యాకోబు 1 : 19 - 22, 3 : 6, 4 : 17, 1 పేతు 2 : 11 ; 3 : 7, 4 : 1 - 16, 1 యోహాను 2 : 4 - 6.

- **సాతాను కుయుక్తులను వాని అనుచరుల మోసపు మాటలను తెలుసుకొండి.**

  1 కొరింథీ 15 : 33, 2 కొరింథీ 2 : 11, 11 : 14 - 15, ఎఫెస్సీ 2 : 1 - 3, 5 : 5 - 10.

- **ఈర్ష్య, సుఖానుభవం లేదా స్వార్థపు కోరికలతో నీవు పురికొల్పబడుతున్నావా? ఇవి పోట్లాటలు, జగడములకు దారితీస్తుందా? దీని ఫలితం, ప్రయోజనం ఏమిటి?**

  కొలొస్స 5 : 11 - 14, యాకోబు 3 : 13, 4 : 4.

- **లోకంపై ప్రేమ, శరీరాశ, నేత్రాశ లేదా జీవవు డంబముతో నీవు పురికొల్పబడుతున్నావా?**

  1 యోహాను 2 : 15 - 17.

- **నీవు చేసే పని పొరుగు వారికి మేలు చేస్తుందా లేదా అది ఎవరికైనా ముఖ్యంగా ఒక బలహీనుడిని పడిపోయేలా చేస్తుందా?**

  మత్తయి 18 : 6 -7, రోమా 14 : 13 - 21, 1 కొరింథీ 8 : 7 - 13.

- **అది చట్టసమ్మతమైనదా, ప్రయోజనకరమైనదా, ఆధ్యాత్మికంగా బలపర్చేదా?**

  1 కొరింథీ 6 : 12, 10 : 23 -24, యాకోబు 1 : 25 - 27.

- **అది నిన్ను అదుపులో ఉంచుతుందా?**

  1 కొరింథీ 6 : 12, 9 : 24 - 27.

- **నీ సమయాన్ని ఉపయోగకరంగా వెచ్చిస్తున్నావా, ప్రభువు చిత్తమేదో గ్రహిస్తున్నావా?**

  కొలొస్స 5 : 15 - 17.

- **నీవు దీనిని విశ్వాసంతో భయం లేకుండా చేయగలుగుతున్నావా? విశ్వాసంతో చేయనిదంతా పాపమే.**

  రోమా 14 : 23, 1 యోహా 4 : 18.

- **ఇది చేస్తున్నపుడు నీలో ఆత్మఫలములు కనిపిస్తున్నాయా? ఎందుకు కనిపించడం లేదు?**

  గలతి 5 : 22 - 23.

- **దేవునిపై ప్రేమతో దీన్ని చేస్తున్నావా, లేక ఇతరులపైనున్న ప్రేమ వల్లనా?**

  మత్త 22 : 36 - 40, యోహా 15 : 11 - 12, రోమా 14 : 15, 1 కొరింథీ 13 : 1 - 8, ఎఫెస్సీ 1 - 2, కొలొస్స 3 : 12 - 14, యాకోబు 2 : 8, 1 పేతురు 1 : 22, 1 యోహా 4 : 7 - 12.

- **దీని విషయమై నీ మనస్సాక్షి నిన్ను తొందరపెడుతున్నదా, లేక ఇది చేయకూడదు ఇలా తినకూడదని హెచ్చరిస్తుందా? అట్లయితే దాన్ని చేయకుండా, అలా అనకుండా ఆగిపో. నీ మనస్సాక్షిని దేవుని నడిపింపును సూక్ష్మంగా గ్రహించుటకు నేర్చుకొనుము.**

  అపో. కార్య 24 : 14, రోమా 2 : 14 - 16, 8 : 16, గలతీ 5 : 16 - 18, 1 తిమోతి 1 : 5, 18 - 19, హెబ్రీ 13 : 18, 1 పేతురు 3 : 16.

- **యేసు ప్రభువు దీనిని చేస్తున్నాడనీ లేదా అంటున్నాడనీ నీవు ఊహించగలవా? లేనట్లయితే, ఆగి, ఎందుకు అలా చేయడో ఆలోచింపుము. నీ మాటలను క్రియలను శ్రేష్ఠమైన ప్రమాణాల ద్వారా శుద్ధి చేసే అలవాటును వృద్ధి చేసుకో.**

  మత్తయి 5 : 48, 1 కొరింథీ 11 : 1, ఫిలిప్పీ 4 : 8 - 9.

- **యేసు నీ చెంత ఉంటే నీవిది చేయగలవా? అనగలవా? నీ కుటుంబం, స్నేహితులు నీతో ఉంటే, ఈ విషయం నీవన్నావనీ లేదా చేశావని ఇతరులకు తెలిస్తే నీవు సంతోషిస్తావా? లేనట్లయితే అది పాపమే.**

  మత్తయి 10 : 26, మార్కు 4 : 21 - 23, 9 : 33 - 34.

- **ఈ విషయం కోపంలోగాని, తొందరపాటుతోగాని చేసినదా? లేక చెప్పినదా? చేయాలన్నా, మాట్లాడాలన్నా ముందుగా నిదానించి, ఆలోచించి చేయుట నేర్చుకొనుము. నీ కోపాన్ని అణచుకొనుటకు నేర్చుకో.**

  సామెతలు 10 : 19, 16 : 32, 17 : 27 - 28, ఎఫెస్సీ 4 : 26 - 27, యాకోబు 1 : 19.

2. **పాపం యొక్క పరిణామాలను, శోధన తెచ్చే అవకాశం కార్యరూపం దాల్చే శక్తిని గుర్తించుము.**

"ఏలాగనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరము నుండి క్షయమను పంటను కోయును, ఆత్మనుబట్టి విత్తువాడు ఆత్మ నుండి నిత్యజీవమను పంట కోయును" (గలతీ 6 : 8)

అన్ని శోధనలూ శోధనను ఎదిరించి విజయులైన వారికి ఆశీర్వాదమును, శోధనలో పడి పాపం చేసిన వారికి ప్రతికూల పరిణామాలను తీసుకువస్తాయి. పాపం చేయుట వలన వచ్చే పరిణామాలు మనం ఊహించిన దానికంటే, ఎక్కువ కఠినంగా ఉండి మన జీవితాలను ప్రతికూలంగా దెబ్బతీస్తాయి. మనమెంతో విలువైనవిగా ఎంచే రంగాల్లో కూడా ఇది సంభవిస్తుంది. మనం పాపం చేసినపుడు, దేవుని మార్గాలను ఆజ్ఞలను తృణీకరిస్తాము. దేవుని ఎదుట మన నిర్మలమైన మనసాక్షిని పాడుచేసుకుంటాము. మన ప్రార్థనలకు ఆటంకం కలుగుతుంది. క్రైస్తవులు పాపమును ఎంచుకొని దానికి దాసులైనప్పుడు సాతానుడు మరింత స్వేచ్ఛగా తన చెడ్డ కార్యాలు జరిగించుటకు పూనుకొంటాడు. దీనికి విరుద్ధంగా, శోధనను ఎదిరించి దేవుని చిత్తానికి లోబడినప్పుడు, స్వాతంత్ర్యం, ఆశీర్వాదం సమృద్ధి జీవములు దాని ఫలితంగా కలుగును. కొన్ని వేల యేళ్ల క్రితం ఎంతో విపత్కర పరిస్థితుల్లో కూడా నమ్మకత్వాన్ని చూపిన యోసేపు, 



యోబులు అనుభవించిన ప్రతిఫలం ఆశీర్వాదాల గురించి మనం ఎరుగుదుము. మనం శోధింపబడిన ప్రతీసారి కట్టడానికి, కూలగొట్టడానికీ, భూలోకంలోనూ, పరలోకం లోను ఆశీర్వాదాలు సమకూర్చుకొనుటకు భూలోకంలో, పరలోకంలో నష్టాన్ని పొందుటకు మనకు అవకాశముంటుంది. దానిని ఎంచుకొనేది మనమే. శోధనను గుర్తించిన తరువాత వెంటనే విఫలమైతే కలిగే నష్టాన్ని, జయిస్తే కలిగే బహుమానాన్ని వెంటనే గుర్తించాలి.

- **నీవు పాపం చేస్తే పాపానికి దాసుడవవుతావనీ, అదుపు తప్పి లొంగిపోతావని గుర్తించు. "ఒక్కదాన్ని తిని సరిపుచ్చుకోవు".**

  కీర్తన 119 : 133, మత్త 6 : 24, యోహాను 8 : 34, రోమా 6 : 16 - 20, గలతీ 5 : 17.

- **పాపం చేయుటకు నీవు ఎంచుకొంటే, దాని పరిణామాలు నీవు ఊహించిన దానికంటే తీవ్రంగా వుంటాయని గుర్తుంచుకో. నీవు విలువైన దానిగా ఎంచేదాన్ని నీవు చెల్లింపవలసి రావచ్చు.**

  1 సమూయేలు 15 : 22 - 28, 2 సమూయేలు 12 : 9 - 14, కీర్తన 39 : 7 - 14, గలతీ 6 : 7 - 8, ప్రకటన 2 : 5.

- **నీవు పాపాన్ని ఎంచుకొంటే నీవు దేవుని ఆశీర్వాదాలను బహుమానాన్ని తృణీకరిస్తున్నావనీ, నీ ప్రార్థనలకు ఆటంకమవుతుందనీ గుర్తించుము.**

  కీర్తన 16 : 11, రోమా 2 : 6 - 7, 10, 1 కొరింథీ 3 : 10 - 15, 2 కొరింథీ 5 : 10, 1 పేతురు 3 : 7, ప్రకటన 2 : 7, 10, 17, 25-28, 3 : 5, 12, 20- 21.

- **నీవు పాపం చేస్తునపుడు నీకన్నా చిన్నవారు పడిపోవుటకు కారణమవుతున్నావనీ సాతాను నీకు ప్రియమైన వారిని ఎదరించడానికి నీవు అనుమతినిస్తున్నావనీ గుర్తించు. నీ సంరక్షణలో వున్న వారిని కాపాడుటకు నీవే ముందు వరుసలో నిలబడుతున్నావు, నీవు మాత్రమే కాకుండా మరెంతో మందిని నీవు ప్రభావితం చేస్తావు.**

  నిర్గమ 20 : 4 - 6, 2 సమూయేలు 12 : 14, యోబు 31 : 9 - 12, సామెతలు 5 : 7 - 14, మత్తయి 18 : 6 - 10.

- **నీవు పాపం చేయాలని ఎంచుకొంటే యేసుక్రీస్తు నామమును ఆయన రక్తమును నీవు తృణీకరించిన వాడివి అవుతావనీ, దేవుని పరిహసిస్తూ ఆయన సహనాన్ని పరీక్షించిన వాడివవుతావని గుర్తుంచుకో. అవినీతితో నీవు సత్యమును అణచివేస్తున్నావు.**

మత్తయి 4 : 7, లూకా 4 : 12, అపో. కార్య 5 : 9, రోమా 1 : 18, హెబ్రీ 6 : 1 - 9, 10 : 26 - 29.

- **నీవు పాపం చేయాలని ఎంచుకొంటే దేవుని నామం దూషించుటకు, అపహసించుటకు ఆయన శత్రువులు నిన్ను సాకుగా ఉపయోగించుకొంటారని గుర్తించుము.**

యోబు 1 : 9 - 11, 2 : 3 - 6, 2 సమూయే 12 : 14, రోమా 2 : 17 - 24.

- **నీవు శోధనను జయించినపుడు నీవు యేసుప్రభువును ప్రేమిస్తున్నావని ఆయనను నిజంగా వెంబడించువాడవని రుజువు పరుస్తున్నావని గుర్తించుము. తప్పిపోయి నశిస్తున్న వారి వలే ప్రవర్తించకు.**

మత్త 7 : 5 - 27, 25 : 41 - 46, యోహాను 14 : 15 - 21, రోమా 2 : 25 - 29, 1 కొరింథీ 6 : 9 - 10, గలతీ 5 : 19 - 21, 1 యోహాను 3 : 7 - 10, ప్రకటన 21 : 8, 22 : 15.

- **శోధన నీకొక పరీక్షయనీ, నీ విశ్వాసమును రుజువు పర్చుటకనీ, అందువలన దేవుడు నిన్ను ఆశీర్వదించి ఇంకా అధికమైన వాటిని అప్పగిస్తాడని గుర్తించుము. (ఉదా : యోసేపు, యోబు) దేవునికి మహిమ తెచ్చుటకు, క్రీస్తులో నీవు బలంగా ఎదుగుటకు శోధన ఒక అవకాశమని గ్రహించు. (అయితే దాన్ని వెతుకుతూ వెళ్లకు)**

ఆది. కాం. 39, 41, నిర్గమ. కాం. 20 : 4 - 6, యోబు 1 : 8 - 12, 2 : 36, 42 : 10 - 17, రోమా 5 : 3 - 5, గలతీ 6 : 7 - 8, 1 పేతురు 1 : 6 - 7, 2 పేతురు 1 : 9 - 11.

3. **పాపమునకు వచ్చే ప్రతిఫలం బాధ, నాశనం, ఉగ్రత, తీర్పు అని గుర్తించుము.**

"అప్పటి క్రియల వలన మీకేమి ఫలము కలిగెను? వాటిని గురించి మీరిప్పుడు సిగ్గుపడుచున్నారు కారా? వాటి అంతము మరణమే". (రోమా 6 : 21)

దేవుడు పాపాన్ని ద్వేషిస్తాడు, ప్రతి అవిధేయతను శిక్షిస్తాడు. (హెబ్రీ 2 : 2) పాపమును దాని పర్యవసానమును దేవుడు ద్వేషిస్తాడనుటకు నిదర్శనం నరకమే. పాపములు క్షమించబడిన క్రైస్తవునికి సిలువ, రక్షకుని బాధ, అవమానం పాపముపై దేవునికి గల ఉగ్రతను నిత్యం గుర్తు చేయాలి. మనం ప్రతి పాపాన్ని చాలా తీవ్రంగా తీసుకొని అట్టి వారికి దేవుడిచ్చే తీర్పు ఎంత భయంకరమో జ్ఞాపకం పెట్టుకోవాలి. మనంగాని, మన పరిచయాలుగానీ గతంలో పాపం చేసినపుడు ఎంత అవమానం పాలయ్యాయో గుర్తు



చేసుకోవాలి. అంతేకాక దేవుని ఆజ్ఞలకు అవిధేయులైనందున, వ్యక్తులు, కుటుంబాలు లేదా దేశాలు ఎంతగా నాశనానికి గురియై, నష్టం, బాధ అనుభవించారో లేఖనాల్లో ఎన్నో ఉదాహరణలు హెచ్చరికలు వున్నాయి.

బైబిలు, పాపం చేసిన వారి ఉదాహరణలు ఇచ్చుట మాత్రమే కాకుండా, పాపాన్ని అసహ్యమైన వాటితో పోల్చుతుంది. ఉదాహరణకు కుక్క తన వాంతిని తిన్నట్టు (సామెతలు 20 : 17) శోధనలో మనలను పడవేసే వాటిని వదిలిపెట్టడానికి మంచి మార్గం ఏమంటే, మన వాంతిని మనమే నాకినట్లు లేదా రక్షకుని హస్తాలలో, పాదాలలో మేకులు దిగగొట్టుతున్నట్టు, లేదా నోటి నిండా గులకరాళ్లను నములుతున్నట్టు లేదా చచ్చిన శవం మీద ఈగలు, పురుగులు ముసురుతున్నట్లు మనసులో చిత్రీకరించడం శోధింపబడినపుడు మనలో వున్న అసహ్యమైన యీ చిత్రాలు జ్ఞప్తికి వచ్చి శోధనకు గల ఆకర్షణాశక్తిని విరిచేస్తుంది. శోధన చాలా తీవ్రమైన సమస్య, అయితే మన సమస్య ఏమంటే, దాన్ని అసహ్యించుకోడానికి బదులు మనం దాన్ని ఎంతో ప్రీతిగా భావిస్తాము. ఒకవేళ సాతానుడు మన మనసులపైనా, భావనలపైనా దాడి చేస్తే, దేవుడు చూచే విధంగా మనం దాన్నిచూడాలి. శోధింపబడినపుడు దానికి లొంగితే వచ్చే విషాద పరిణామాలను జ్ఞప్తికి తెచ్చుకోవాలి. ఇంత శ్రమపడటానికి పాపం అనుకున్నంత విలువైనది కాదు.

- **దేవుడు పాపమును ఎంతగా ద్వేషిస్తాడో గుర్తుంచుకొనుము. క్రీస్తు సిలువను గుర్తు చేసుకో. దేవుని తీర్పు, ఉగ్రత నరకం పాపకారణంగానే వస్తుందని గుర్తుంచుకో.**

మత్తయి 26 : 57, 27 : 54, రోమా 1 : 18, 2 : 1 - 10, ఎఫెసీ 5 : 6, కొలొస్స 3 : 5 - 6, 1 పేతురు 2 : 8, ప్రకటన 20 :11-15, 21 : 8, 28: 15.

- **పాపం యొక్క "ప్రయోజనాలు" అంటే ఇబ్బంది, నష్టం, బాధ, దోషారోపణ నాశనం మరియు మరణాన్ని గుర్తుంచుకో.**

యోబు 31 : 9 - 12, సామెతలు 5 : 7 - 14, 6 : 26 - 35, 7 : 22 - 23, రోమా 2 : 5 - 9, 6 : 21 - 23, 8 : 8, యాకోబు 1 : 15.

- **ప్రతి పాపం బయటపడి తీర్పు తీర్చబడుతుందని ప్రతిమాట ప్రతి క్రియను దేవుడు వింటాడనీ, చూస్తాడని గుర్తుంచుకొనుము.**

2 సమూయే 12 : 11 -12, యోబు 31 : 4, కీర్తన 44 : 20 - 21, 90 : 8, 119 : 168, 139 : 1 - 6, ప్రసంగి 12 : 13 - 14, యిర్మియా 16 : 17 - 18, మత్తయి 10 : 26, 12:36, రోమా 2 : 1 - 11, 1 కొరింథీ 3 : 12 - 15, హెబ్రీ 4 : 13.

- **దేవుని క్రమశిక్షణలో గల బాధను గుర్తుంచుకో, మనలను పరిశుద్ధులుగా చేయుట కొరకు ఆయన మన అవిధేయతను తప్పక క్రమశిక్షణ క్రిందికి తెస్తాడని తెలుసుకో.**

  కీర్తన 7 : 12, 39 : 11, యిర్మియా 17 : 10, హెబ్రీ 2 : 2, 12 : 5 - 11.
- **పాపం వల్ల వచ్చు సుఖానుభవం త్వరగా గతించిపోతుందనీ బాధ మాత్రం చాలాకాలం వుంటుందనీ దాని పర్యవసానం శాశ్వతంగా వుంటుందని గుర్తుంచుము.**

  2 సమూయే 12 : 10 - 12, సామెత 7 : 23 - 27, హెబ్రీ 11 - 25.
- **నీవు పాపం చేయడం వల్ల మిగిలిన క్రైస్తవులు, నీ కుటుంబం పడే బాధను అవమానాన్ని గుర్తించుము.**

  కీర్తన 69 : 6, 1 కొరింథీ 12 : 26.
- **నీవు పాపము చేయాలని ఎంచుకొన్నప్పుడు, అంధకార శక్తులతో పోరాటం నుండి నీవు తప్పుకున్నట్లే. దీని మూలంగా నీవు కీడు చేయుటకు సాతానుకు అవకాశమిస్తున్నావని గుర్తుంచుకో.**

  1 యోహాను 3 : 19 - 22.
- **శోధనకు లొంగిపోయిన వారి ఉదాహరణలు మనకు బోధించుటకే బైబిలులో ఇవ్వబడినవని గుర్తించుము.**

  ఆది. కాండ. 3 : 1 - 21 (ఆదాము, హవ్వ), 4 : 1 - 15 (కయీను) 19 : 1 - 38 (సొదొమ, గొమొర్రా) నిర్గ.కాం. 15 : 22, 17 : 7, 32 : 1, 33 : 7, సంఖ్యా 11 : 1, 14 : 45, 16 : 1 - 17, 13, 25 : 1-8, న్యాయాధి 1 - 21, 1 కొరింథీ 10 : 1 - 13 (ఇశ్రాయేలు దేశం), 1 సమూయే 2 : 12 - 4 : 22 (ఏలీ అతని కుమారులు) 1 సమూయే 13 - 16, 22, 28 (సౌలు), 2 సమూ 11 - 12, (దావీదు) 1 రాజులు 11 (సొలొమోను) 1 రాజులు 12 - 2 దినవృత్తా (ఇశ్రాయేలు, యూదా రాజులు), మత్తయి 16 : 21 - 23, 26 : 69 - 75, గలతీ 2 : 11 -14 (పేతురు) అపొ. కార్య 5 : 1 - 11 (అననియ సప్పీర) ప్రకటన 2 - 3 (ఏడు సంఘములు).
- **బైబిలులో పాపాన్ని గూర్చిన ఉపమానాలు, ఉదా : "మాచిపత్రిలా కటిక చేదు", "రెండు అంచుల ఖడ్గము", "కుక్క తన వాంతిని తినునట్లు"గా ఇవ్వబడినవి. శోధనలకు బదులుగా వీటిని మరికొన్ని అసహ్య చిత్రాలను మనసులో ఊహించుము.**

  సామెత 5 : 4, 6 : 27, 20 : 17, 25 : 14, 18; 19, 26, 28, 26 : 11, 13 -14, 17 - 21, 2 పేతు 2 : 22.



**4. లేఖనమును వల్లించి ప్రభువు నామంలో కీడును ఎదిరించుము.**

"యేసు వానితో, సాతానా, పొమ్ము - ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రమే సేవింపవలెను. అని వ్రాయబడియున్నదనెను" (మత్త 4 : 10)

యేసు అరణ్యములో సాతానుచే శోధింపబడినపుడు, ద్వితియోపదేశ కాండములో వున్న దేవుని ధర్మశాస్త్రమును ఎత్తి చూపిస్తూ ప్రతి శోధనకు తగిన రీతిలో జవాబిచ్చాడు. శోధనను ఆర్పుటకు ఇది సాధారణమైనదైనా ఒక శక్తివంతమైన మార్గము. ఎందుకంటే ఇది మన ఆత్మలకు విధేయతనిచ్చి పాపమంటే ఏమిటో జ్ఞప్తికి తెస్తుంది. కాబట్టి మనం ఏ పాపాలతో శోధింపబడుతామో వాటికి సంబంధించి లేఖన భాగములను కంఠస్థము చేయుట అవసరం. ఉదాహరణకు కోపం లేదా వ్యామోహంతో శోధింపబడినపుడు, మత్త. 5 : 21 - 22, 5 : 27-30 లను కంఠస్థము చేయుము. ఆ వచనాలు తీవ్రంగా ఫలించేలా ఏ సమయంలోనైనా వాటిని వెంటనే కంఠస్థం చేయాలి. ఏదైనా ఒకటి పాపమేమోనని అస్పష్టంగా గుర్తించితే సరిపోదు. నీ పాపానికి సంబంధించిన లేఖనభాగాన్ని నీవు బాగా ఎరిగి వుండాలి. చివరి శోధన తర్వాత, సాతానుని యేసు గద్దించి "సాతానా, పొమ్ము" అని చెప్పి ఆ ప్రతిఘటనను అంతం చేశాడు.

- **శోధనకు సంబంధించిన వాక్యమును వల్లించు.**

  కీర్తన 119 : 9 -11, మత్త 4 : 1 - 11, లూకా 4 : 1 - 13.
- **ఎదిరించుటకు గల కారణములను స్పష్టంగా చెప్పు.**

  ఆది.కాం. 39 : 7 - 9, మత్త 16 : 23.
- **శోధన వెనుక దాగియున్న అపవిత్రాత్మల ప్రభావములను గుర్తించి గద్దించుము.**

  మత్త 4 : 10, 16 : 23, మార్కు 16 : 17, అపొ.కార్య. 16 : 18, యూదా 9
- **చింతలు బాధలు అధికమైనపుడు దేవుని వాక్యమును ధ్యానించుము.**

  కీర్తన 94 : 19.

**5. శోధనను వెంటనే ఖచ్చితంగా, దృఢంగా తిరస్కరించుము.**

"కాబట్టి శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి. మరియు మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి". (రోమా 6 : 12, 13 బి)

శోధనను ఫలవంతంగా ఎదిరించాలంటే, మనం వెంటనే ఖచ్చితంగా ప్రతిస్పందించాలి. మనం దానికి తాత్కాలికంగా అనిశ్చితంగా స్పందిస్తే, శోధనకు తలుపు తెరచి వుంచితే అది మనలన వెతుకుతూ వచ్చి ఓడిస్తుంది. శోధన గట్టిగా

తలుపు తట్టినపుడు అనిశ్చితంగా స్పందిస్తే దాన్ని సింహద్వారం నుండే ఆహ్వానం పలికినట్టే. గట్టిగా మూయబడని బీటలు పడిన గోడ నుండి వరదనీరు ప్రవేశించునట్లు, పాపమునకు మూయబడని వరకే శోధనకు ఎదురునిలిచి ధృఢంగా ఉండవచ్చు. అయినా వాళ్లు పాపం చేయడానికి తావిస్తుంటారు, లేదా తమ మనసుల్లో పాపాన్ని గూర్చి ఆలోచిస్తూ వుంటారు లేదా ఆ శోధన పుట్టే స్థలం చుట్టూనే తిరుగుతూంటారు. శోధనను తిరస్కరించడానికి గట్టి నిర్ణయం తీసుకొని పాపం చేయడం చేయరు.

ఉదాహరణకు, ఒకవేళ నీవు టి.వి. లేదా ఇంటర్నెట్‌లో అశ్లీల చిత్రాలు చూడాలనే కోరికతో శోధింపబడినట్లైతే, వెబ్‌సైట్ లేదా ఛానెల్ మార్చుట మాత్రమే సరిపోదు. ఎందుకంటే, నీవు తిరిగి దాన్ని చూసే అవకాశముంది. నీవు వాటి ప్రవేశమార్గము లన్నిటినీ మూసివేసి కంప్యూటర్ లేదా టి.వి.ని కట్టివేసి ఆ గది బయటకు వెళ్లాలి. దానినుండి శాశ్వతంగా దూరంగా వుండాలంటే "ఫిల్టర్ (వడపోతను) అమర్చే నిపుణులనెవరినైనా అడగాలి. శోధన అలా వస్తూనే వుంటుంది. కాబట్టి దాన్ని వెంటనే స్థిరంగా గట్టిగా ఎదరించకపోతే దాన్ని తిరిగి ఆహ్వానించినట్టే. తదననుసారంగా క్రియలు చేపట్టి వ్యవహారాన్ని చక్కపర్చుట వలన మనము శోధనను జయించగలము. (ఒక హెచ్చరిక శోధన మూలాన్ని తొలగించుటకు ప్రయత్నించినంత మాత్రమున, మనము పాపమును శాశ్వతంగా దూరపర్చలేము. మనకు సహాయపడు మార్గాలను పాడుచేసుకునే అవకాశాలను ఎప్పుడూ కలుగు తూనే ఉంటాయి. శోధనలో పడకుండ మనం చేసే ప్రయత్నాలు కొండ శిఖరం అంచున కంచె వేసినట్టు వుంటుంది. నిజంగా కావాలనుకొంటే ఒకడు ఎప్పుడైనా దానిపై నుండి దూకి వెళ్లవచ్చును, అయితే ఆ అడ్డు కంచె అనుకోకుండా జారిపోయే పరిస్థితిని నివారించడానికి సహాయం చేస్తుంది. కంచెలు వుండుట మంచిదే, అయితే చివరిగా మనం పాపపు ఆశలకు బదులుగా ఆయన నీతిని ఆశిస్తూ ప్రభువుతో మన సంబంధాన్ని పునర్నిర్మించుకోవడం చాలా అవసరం).

- **శోధనకు వ్యతిరేకంగా వెంటనే స్పందించడం, ఆత్మవిమర్శ చేసుకొని పాపం నుండి నీతివైపునకు వెంటనే తిరగడం అలవాటు చేసుకోవాలి. అపవాదిని ఎదిరించుడి, అపుడు వాడు నీ వద్ద నుండి పారిపోతాడు.**

  యాకోబు 4 : 7, 1 పేతురు 5 : 8 - 9.

- **సాతాను అగ్ని బాణములను ఆర్పివేయడానికి, దేవుని యందు ఆయన వాక్యము నందు విశ్వాసముంచి విశ్వాసమనే డాలును ఎత్తిపట్టుకో. సాతాను అగ్నిబాణములు నీకు తగులకుండా తప్పించుకోడానికి నీ నాలుక కరచుకొని లేఖనాన్ని తిరగవేసి, నీ దృష్టిని మరల్చి సాతాను అగ్నిబాణాలు నీకు తగలకుండా ఉండటానికి అవసరమైన సమస్తాన్నీ చేయుము. నీ ఆత్మకు వ్యతిరేకంగా పోరాడే శారీరక కోరికలతో పోరాటాన్ని సాగించుము.**

  ఎఫెసీ 6 : 14 - 18, 1 పేతురు 2 : 11.

- **నీ మనస్సాక్షితో వాదించకుము, దేవుని యెదుట నిర్మలమైన మనస్సాక్షితో విశ్వాసంతో చేయలేని పనిని నీవు చేయకుము.**

  రోమా 14 : 22 - 23, హెబ్రీ 11 : 6, తీతు 1 : 15.

- **శోధన గూర్చి ఆలోచించి దానిపై మనసు లగ్నం చేయుటకు నిరాకరించుము. నీ ఆలోచనలలో అది కాలు నిలుపటానికి నిరాకరించుము.**

  ఆది. కాండ. 39 : 10, యోబు 31 : 1, కీర్తన 101 : 1 - 8.

- **నీ శరీరంలో పాపమును ఏలనీయకుము, తిరిగి పాపానికి దాసుడవగుటకు నిరాకరించుము.**

  యోహాను 8 : 34, రోమా 6 : 12 - 20.

- **అపజయం అపరాధ భావం, అవమానం, నిరాశలవైపు తిరిగి మళ్లుటకు నిరాకరించుము.**

  కీర్తన 119 : 80, యెహెజ్కే 16 : 52 - 54, 62 - 63, 36 :31-32, రోమా 6 : 21, హెబ్రీ 10 : 26 - 27.

- **దేవుని యెదుట నీ నమ్మకాన్ని పారవేయడానికి నిరాకరించుము. దానికి గొప్ప బహుమానం ఉంది.**

  హెబ్రీ 3 : 6, 10 : 23, 35 - 39, 1 యోహా 2 : 28 - 29, 3 : 21 - 24.

- **పరిశుద్ధాత్మను దుఃఖపర్చడానికి లేదా ఆర్పుటకు లేదా ఆయనను పాపంలో పాలిభాగస్థునిగా చేయడానికి నిరాకరించుము.**

  1 కొరింథీ 6 : 15 - 20, ఎఫెసీ 4 : 30, 1 థెస్సలో 5 : 19.

- **దైవ కుమారుని "కాలి క్రింద అణగద్రొక్కుటకు", "కృపాయుక్తమైన ఆత్మను అవమానపర్చుటకు నిరాకరించుము.**

  హెబ్రీ 10 : 26 - 29.

- **పాపులు చేసే హేతువాదానికి ప్రలోభాలకు తావివ్వకుము.**

  కీర్తన 1; సామెత 25 : 26, 1 కొరింథీ 15 : 33, ఎఫెసీ 4 : 17 - 19, 5 : 5 -12, 1 పేతురు 4 : 3 - 5.

- **జాగరూకతతో వినుము లేదా పడిపోగలవు. నీవు శోధింపబడలేవనే ధీమా లేదా అహంభావాన్ని ప్రదర్శించకుము. శోధనతో ఆటాడుకొనినా దాని ప్రభావానికి లోనుకానని అనుకోవద్దు.**

  1 కొరింథీ 10 : 12, గలతీ 6 : 1.

- **నీవు శోధనను ఎదిరించుటకు నీ ఆలోచనాశక్తిని ఉపయోగించుము. పాపమును తప్పించుకోడానికి ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొంటున్నట్లు ఊహించుకో. ఈ పాపంలో పడడం కన్నా వేరేదైనా శారీరక హానిని ఎంపిక చేసుకున్నట్లు ఊహించుకొనుము. పాత స్వభావం సిలువవేయబడినట్లుగా ఊహించుము. ఈ పాపాన్ని బహు అసహ్యకరంగా, అంటే ఇసుకను లేదా కక్కిన దానిని తిన్నట్లుగా చిత్రించుకొనుము.**

  సామెత 20 : 17, 26 : 11, మత్తయి 5 : 29 - 30, గలతీ 2 : 20.

- **ఎదిరించు, భరించలేనంతదిగా కనిపించినా ఎదిరిస్తూనే ఉండుము. పాపం చేయుటకు కేవలం నిరాకరించుము. పాపం చేయను అని చెప్పుము. అపజయానికి ఒప్పుకోకు. వ్యక్తిగతమైన నష్టం, బాధ కల్గినా ఎదిరించుము.**

  యాకోబు 1 : 22, కీర్తన 18 : 23, 119 : 112, ఎఫెసీ 6 : 10 - 18, 2 తిమోతి 3 : 12, హెబ్రీ 11 : 25 - 26, 12 : 4, యాకోబు 4 : 7, 1 పేతురు 4 : 1 - 2, 5 : 9 - 10.

**6. శోధన పుట్టే చోటు నుండి వెంటనే వైదొలగు, పారిపొమ్ము!**

"నీవు యౌవనేచ్ఛల నుండి పారిపొమ్ము. పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితో కూడ నీతిని, విశ్వాసమును, ప్రేమను, సమాధానమును వెంటాడుము".(2 తిమోతి 2: 22)

నిన్ను శోధించే ప్రతి దాని నుండీ వెంటనే నీవు తొలగిపో. నీవు ఆ పరిసరాల్లో ఎంత ఎక్కువసేపు వుంటే, అంత ఎక్కువగా నీవు శోధన గురించి ఆలోచించడానికి అనుమతించు కుంటావు. నీకు ఆసక్తి కలిగించడానికి సాతానుకు ఎంత అవకాశం ఇస్తే, శోధనను ఎదిరించుట నీకు అంత కష్టతరమవుతుంది. నీ మనసులో సాతాను చొప్పించే తలంపులను, రూపాలను తెంచివేయుము. అవినీతికరమైన విషయాలను చిత్రీకరిస్తున్న టీ.వి.ని కట్టివేసి వెంటనే ఆ భవనం, లేదా గది నుండి వెళ్లిపో. ఒక స్త్రీ లేదా పురుషుడి వ్యామోహం చేత నీవు శోధింపబడితే, నీపై అధికారం కలిగి నిన్ను ఆధీనం చేసుకొనే విషయాలు లేదా మత్తు పానీయం లేదా సిగరెట్టును చూసి నీవు శోధింపబడితే, పైకి, క్రిందికి, అటో, ఇటో, ఎటో చూడు కాని దాని వంక చూడకు. ఒకవేళ మనం దానివైపు చూస్తే, మన దృష్టి దానిపై నిల్చిపోతుంది. మనం దానిపై



దృష్టి నిలిపితే దాన్ని ఎదిరించాలనే నిశ్చయానికి బదులు ఆసక్తి, పరిచయం, తర్వాత కోరిక కలుగుతుంది. కనుక శోధించే విషయాల నుండి నీవే దూరంగా తొలగిపో. సామెతలు 4 : 23 - 27ను కంఠస్థము చేయుము. అది ఒక అలవాటుగా మారే దాన్ని అభ్యసించుము. చిట్టచివరగా నిన్ను శోధించే విషయాల దగ్గరకు తిరిగి వెళ్లకుండా సహాయపడే ముందు జాగ్రత్తలు తీసుకో. నీ వెనుకవున్న ద్వారమును మూసివేయి. శోధించే విషయాల నడుమ వుంటే నీవు శోధనను ఎదుర్కొనలేవు.

- **సాధ్యమైనప్పుడంతా శోధన పుట్టే స్థలం నుండి పారిపొమ్ము. శోధన పరిధి నుండి తప్పించుకొనుము.**

  ఆది.కాం. 39 : 12, 1 కొరింథీ 5 : 11, 6 : 18, 10 : 14, 15 : 33, 1 తిమోతి 6 : 10 - 11.

- **నిన్ను తొట్రిల్ల జేసే విషయాలను నీ జీవితం నుండి తొలగించుము, పెరికి వేయుము, మానుకొనుము. పాపం చేయడానికి గల అనుకూలతను, శోధన ప్రవేశించేందుకు సహాయపడే చిన్న సందును కూడా తొలగించు.**

  మత్తయి 5 : 29 - 30, రోమా 13 : 14.

- **దుర్మార్గత నుండి నీ పాదములను త్రిప్పుకొనుము. అక్కడికి వెళ్లకు. శోధన వస్తుందని చూసినపుడు దాన్ని నివారించేందుకు వెంటనే తగిన చర్యలు చేపట్టు.**

  కీర్తన 119 : 101, సామెతలు 4 : 23 - 27, 5 : 7 -8, 7 : 6 -9, 19 : 16, 27 : 12.

- **దేవుని హెచ్చరికలను గుర్తించి విధేయుడవై ఉండు.**

  రోమా 8 : 12 - 14

- **నిన్ను శోధించే "గిన్నె వైపు" విషయాలపై దృష్టి సారించకుము, మోసపూరితమైన పాపపు ఆకర్షణలో చిక్కుకొనకుండ నీవు దూరంగా వెళ్లిపో. నిన్ను శోధించే దేనినైనా అనుకోకుండా చూసినట్లైతే వెంటనే ప్రక్కకు తొలగి, తిరిగి దాని వంక చూడకు.**

  2 సమూయేలు 11 : 1 - 4, సామెత 6 : 25, 23 : 30 - 35.

- **ఎల్లప్పుడు తప్పించుకోడానికి దేవుడు ఏర్పరచే మార్గాలను వెదకి వాటిని సద్వినియోగపర్చుకో.**

  1 కొరింథీ 10 : 13.

- **దేవుని దగ్గరకు పరుగెత్తు. క్రీస్తులో ఆశ్రయం పొందు. ఆయన నామంలో ప్రార్థించు ఆయన వాక్యంలోని కాపాదలను పొందుకో.**

కీర్తన 31 : 1 - 5, 19, 61 : 1 - 4, 91 : 1 - 4, 9 - 16, 119 : 114, 121 : 7 - 8, సామెత 6 : 23 - 25, 18 : 10, 30 : 5, మత్త 11 : 28 - 30, యోహా 8 : 31 - 32.

- **శోధన ఎక్కడ, ఎప్పుడు వస్తుందో ముందుగానే ఊహించుటకు నేర్చుకొని, భవిష్యత్తులో దానికి దూరంగా ఉండుము.**

  సామెత 22 : 3.

7. **పాపం విషయమై మరణించినట్లు దేవుని కొరకై జీవిస్తున్నట్లు నిన్ను నీవే ఎంచుకో.** "ఏలయనగా ఆయన చనిపోవుట చూడగా, పాపము విషయమై, ఒక్కమారే చనిపోయెను గాని ఆయన జీవించుట చూడగా, దేవుని విషయమై జీవించుచున్నాడు. అటువలే మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసు నందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచుకొనుడి". (రోమా 6 : 10 - 11).

మన విశ్వాసానికి మన ప్రవర్తన నిజమైన ప్రతిబింబం. మన నమ్మకాలు మనం ఎరిగిన దానికి, దానిలో మనకు గల విశ్వాసానికి ప్రతిబింబాలు. బైబిలు దేవుని వాక్యమనీ, యేసు మనుష్యులందరికి తీర్పు తీర్చి ఒకానొకరోజు ప్రతి విషయం వెలుగులోకి తెస్తాడనీ నమ్మకపోతే శోధనతో మనం మరి ఎక్కువగా పోరాడవలసి వుంటుంది. తన అభివృద్ధిని తక్కువగా అంచనా వేస్తున్నందున ఆ అవిశ్వాసి ఎన్నడు విజయం పొందలేడు, (యాకోబు 1 : 5 -8), తాను ఎక్కడికి వెళ్లదలిచాడో అతనికి నిశ్చయంగా తెలీదు. యేసు మన పాపం నుండి మనలను స్వతంత్రులుగా చేశాడనీ, ఆయన ద్వారా క్రైస్తవులంగా మనం పాపమునకు చచ్చినవారమనీ తెలిపే లేఖనమును మనం విశ్వసించకుండా వుంటే, పాపపు పట్టు నుండి మనమెన్నడు తప్పించుకోలేమనీ, మనం పాపం చేయునపుడు, మనకు నిరీక్షణ లేదనీ, పాపం చేసినపుడు మనకు మనమే సాయం చేసుకోలేమనే తలంపు మొలకెత్తడానికి అవకాశమిస్తాము. మనుష్యులు సత్యాన్ని ఎరుగకుండా లేదా విశ్వసించకుండా వున్నప్పుడు అనేకమైన అబద్ధాలు మొదలవుతాయి. అయితే లేఖనము దేవుని వాక్యమని నమ్మని వారికి (1 థెస్సలోనికి 2 : 13, 2 తిమోతి 3 : 16 - 17) నేనొక ప్రశ్న అడుగుతాను. మీరనుకొన్న ప్రత్యామ్నాయం సత్యమని మీకెలా తెలుస్తుంది?

నేను ఒక నాస్తికుడిగా వుండేవాడిని. పరిణామ వాదమును గట్టిగా నమ్మేవాడిని. బైబిలులో తప్పులున్నాయని దాన్ని నమ్ముటకు వీలుకానిదని నేను అంటూ వుండేవాడిని. అయితే నా అపనమ్మకానికి పునాది క్షుణ్ణంగా చదివిన సత్యాలపైనా, సమాచారం



పైనా ఆధారపడిందా లేక నేను విన్నదాన్ని నమ్మినదాన్నే వల్లిస్తున్నానా? దురదృష్టవశాత్తూ, ముందుగానే దృఢంగా ఒక అభిప్రాయాన్ని ఏర్పరచుకొని వున్న అజ్ఞను చెప్పినదాన్ని నేను గుడ్డిగా విశ్వసించాను. ఇతర విషయాలను పరీక్షించే ఆశ నాకు లేకపోయింది. అయితే ఇప్పుడు లేఖనాలు మిక్కిలి విశ్వాసయోగ్యమైన చరిత్ర మూలమనీ మానవాళికి సంబంధించిన సమాచారం అందులో వుందనీ నేను నమ్ముతున్నాను. ప్రాచీన చరిత్రలో యేసుక్రీస్తు పునరుద్ధానము చరిత్రలో చక్కగా నిరూపించబడిన వాస్తవమని వాదించే పండితుల వాదనను నేను విశ్వసిస్తున్నాను. నాస్తికులు తప్పుడు విశ్వాసంతో, అహంకారంతో సమర్థించే డార్విన్ సిద్ధాంతం నిజం కావని ఇప్పుడు అందుబాటులో వున్న శాస్త్రీయ సత్యాలు చెబుతున్నాయి. నేను లేఖనములను అనుమానించాలనే శోధనలోబడినపుడు అనుకోకుండా అణువులు ఢీకొనుట ద్వారా జీవరాశి రూపొందడానికి నమ్మలేని అసాధ్య సంఘటనలు ఒకదాని వెంట ఒకటి జరిగాయి అనే అసత్యాలు గుర్తు చేసుకుంటాను. వరుసగా వేలాదిసార్లు లాటరీని నేను గెలుచుకొనుట ఎంత వింత? అయితే నాస్తికుడు అంతకన్నా ఎంతో అసాధ్యమైన వాటిని నమ్ముతున్నాడు. నమ్మశక్యం కాని సంక్లిష్టమైన జీవిత రసాయన సమ్మేలనాన్ని నేను గుర్తుకు తెచ్చుకుంటాను. అందులో చాలాభాగం మనిషికి యింకా అర్థం కాలేదు. ఇది అత్యద్భుత జ్ఞానం, శక్తి గల దేవుడే జీవాన్ని సృష్టించాడని స్పష్టం చేస్తోంది. దేవునికి ఏ సంబంధం లేకుండా జీవం ఓ సహజపద్ధతిలో పుట్టుకవచ్చింది, అని ఎవరన్నా చెప్పవచ్చు. అయినా యీనాడు అలాంటి విధానాలు పనిచేస్తున్నాయనడానికి ఎవ్వరూ రుజువులు చూపించలేరు. సాతాను సజీవుడై మనుషుల ఆత్మల కోసం పోరాడుతున్నాడనడానికి నాకే యిదే నిదర్శనం. నేనీవిషయాలన్నిటినీ ఎందుకు తరిచి చూస్తున్నాను? ఎందుకంటే పరిణామ సిద్ధాంతం సత్యమనీ, బైబిలు తప్పనీ, తప్పుఒప్పు అనేవీ, పాపం అనేదీ లేదనీ ఒప్పించబడే వారినుండే ఎక్కువ శోధన వస్తుందని నేను నమ్ముతున్నాను. ఇలాంటి ఆలోచన ప్రజల దృక్పథాలను ఎత్తుకపోయి, సంఘాన్ని అన్ని దశలలోనూ పాడు చేసింది. అవిశ్వాసం అత్యధికమయ్యింది. అవినీతితో కూడిన ప్రవర్తన శిఖరాగ్రాలు చేరుకుంది. యేసు చెప్పినట్లు "అక్రమము విస్తరించుట చేత అనేకుల ప్రేమ చల్లారును" (మత్తయి 24 : 12) దేవుని వాక్యంలో మన నమ్మకాన్ని బలపర్చడానికీ, శోధన వచ్చినపుడు మన విశ్వాసానికి గట్టి పునాదిని వేయడానికీ మంచిమార్గం దేవుని వాక్యం, క్రీస్తు పునరుద్ధానం గూర్చిన సత్యాలను చదవడమే. లేఖనము తేటగా తెలిపినట్లు (1 కొరింథీ 15 : 1- 20)

యేసుప్రభువు మృతుల నుండి నిజంగా లేపబడినట్లైతే, క్రైస్తవుడు క్రీస్తుతో కూడా సిలువవేయబడి పాపము కొరకు మరణించాలనే సత్యము కూడ విశ్వాసయోగ్యమైనది. అప్పుడు మనం విశ్వాసవిధేయయతలతో యేసుక్రీస్తు ప్రభువు ద్వారా మనం పాపంపై విజయం పొందగలమని తెలిపే లేఖనాలకు ప్రతిస్పందించాలి.

- **యేసుక్రీస్తు ద్వారా పాపంపై విజయాన్ని నీవు ముందుగానే పొందుకున్నావని విశ్వసించు.**

  1 యోహాను 5 : 4 - 5

- **నీ శరీరం ప్రభువుకు ఆలయమనీ, పరిశుద్ధాత్ముడు నీలో వున్నాడని విశ్వసించుము. నీలో నివసించే పరిశుద్ధాత్ముని శక్తి ద్వారా నీవు శోధనను జయించగలవని విశ్వసించుము. లోకములో వున్న వానికంటే నీలో వున్నవాడు గొప్పవాడని విశ్వసించుము.**

  యోహాను 14 : 16 - 26, రోమా 8 : 9 - 14, 1 కొరింథీ 3 : 16 - 17, 6 : 15 - 20, 1 యోహాను 4 : 4.

- **జీవము, భక్తికి సంబంధించినవన్ని ఒక క్రైస్తవునిగా నీకు ఎప్పుడో యివ్వబడినవని విశ్వసించుము. శోధనను జయించుటకు అవసరమయ్యే శక్తి వనరులన్నీ నీకు వున్నాయని విశ్వసించుము.**

  యోహాను 8 : 31 - 35, 2 పేతురు 1 : 3 - 4.

- **ఒక క్రైస్తవుడిగా నీవు యేసుక్రీస్తు ప్రశస్తమైన రక్తం చేత కొనబడినావని విశ్వసించు. నీవు నీ స్వంతవాడివి కావు గాని నీతికి దాసుడవు. యేసుకు యోగ్యమైన రీతిలో నడవడం ఒక క్రైస్తవునిగా నీ కనీసబాధ్యతయై యుంది.**

  రోమా 6 : 15 - 22, 8 : 12 - 13, 1 కొరింథీ 6 : 19 - 20, గలతీ 2 : 20, 5 : 17, కొలొస్స 1 : 9 - 14, 1 పేతురు 1 : 18 - 19.

- **విశ్వాసము లేకుండా నీవు దేవుని సంతోషపర్చలేవని విశ్వసించుము.**

  హెబ్రీ 11 : 6.

8. నీకు సహాయం చేయమని దేవుని కోరుకొనుము.

"యెహోవా, నా ప్రభువా, నా కన్నులు నీ తట్టు చూచుచున్నవి. నీ శరణుజొచ్చియున్నాను. నా ప్రాణము ధారపోయకుము. నా నిమిత్తము వారు ఒడ్డిన వల నుండి, పాపము చేయువారి ఉచ్చుల నుండి నన్ను తప్పించి కాపాడుము" (కీర్తన 141 : 8 - 9)



మన స్వశక్తితో శోధన జయించుట అసాధ్యము. శోధన జయించుటకు మనకు దేవుని శక్తి జ్ఞానము, సహాయము ఎంతో అవసరమై వుంటుంది. మనము క్రీస్తులో నిలిచి వుండాలి. (యోహాను 15 : 1 - 7) మనం నిజంగా పాపంపై విజయాన్ని కోరుకుంటే ఆయన సహాయానికి వస్తాడు. అయితే చాలాసార్లు మనం దేవుని సహాయాన్ని అడగడం మర్చిపోతుంటాము. దేవుడు మనకు అదనపు శక్తిని, ముందుకు సాగుటకు తెరచిన ద్వారాన్ని, కావలసిన ఇంగిత జ్ఞానాన్ని, అవసరమైన సమస్తాన్నీ అవసర సమయంలో అనుగ్రహిస్తాడు. శోధన భరించుట మరీ కష్టమైనప్పుడు దైవ సహాయం కొరకు ప్రార్థించుటకు అలవర్చుకొనుము. నీ స్వశక్తి మీద స్వబుద్ధి మీద ఆధారపడవద్దు. (సామెత 3 : 5 - 6)

- **పాపం, శోధనల నుండి విడుదల కోసం దేవునికి ప్రార్థించుము.**

  కీర్తన 18 : 6, 28 : 1 - 3, 31 : 1 - 5, 34 : 4 - 7, 15 - 18, 39 : 8, 57 : 1-6, 61 -1-4, 69 : 13 - 19, 77 : 1 - 6, 116 : 1 - 11, 119 : 58, 94, 173, 176, 141 : 1 - 4, 8 - 10, 143 : 9 - 12, మత్తయి 6 : 13.

- **తప్పించుకోడానికి మార్గము చూపమని ప్రార్థించు.**

  కీర్తన 116 : 8, సామెతలు 18 : 10, 1 కొరింథీ 10 : 13.

- **నీ పాపం గురించి, పాపపు కోరికల గురించి దైవసన్నిధిలో పశ్చాత్తాపపడుము.**

  1 యోహాను 1 : 7 - 10.

- **జ్ఞానం ఇమ్మని దేవుని ప్రార్థించు, సరియైన త్రోవ, తప్పుడు త్రోవలను, ఆయన చిత్తాన్ని, పాపాన్ని గుర్తించే జ్ఞానం కొరకు వేడుకొనుము.**

  కీర్తన 119 : 33 - 39, యాకోబు 1 : 5 - 8.

- **నీ చింతలు ఆందోళనలన్నిటిని వెంటనే దేవుని దగ్గరకు తీసుకొని పొమ్ము.**

  ఫిలిప్పీ 4 : 6 - 7.

- **శోధింపబడిన వారికి సహాయపడే సానుభూతి విజయం యిచ్చే ప్రధాన యాజకుడు నీకున్నాడని తెలుసుకొనుము.**

  హెబ్రీ 2 : 17 - 18, 4 : 14 - 16, 7 : 23 - 28, 1 యోహాను 2 : 1 - 2.

- **నీ శోధనకు మూలమైన వారి ఆత్మీయ నిత్యమైన ప్రయోజనం కొరకు ప్రార్థించుము. సాతాను దుర్గములను పడగొట్టుటకు ప్రార్థించి ప్రార్థనలో ఎదుర్కొనుము. సాతాను తలపెట్టే కార్యములను వినాశనం చేసే ఒక ప్రార్థనా అంశమును ఎంపిక చేసుకొని శోధింపబడినప్పుడు దాని కొరకు ప్రార్థించుము.**

  మత్తయి 5 : 44, లూకా 23 : 24, 2 కొరింథీ 10 : 4.

9. **ఎట్టి పరిస్థితిలోనైనా జయించుటకు తీర్మానించుకొనుము.**

"మూర్ఖచిత్తుడు నా యొద్ద నుండి తొలగిపోవలెను. దౌష్ట్యమును నేను అనుసరింపను". (కీర్తన 101 : 4).

మన స్వశక్తి చేత మనము శోధనను జయించలేము. కనుక, శోధనను జయించు టకు మనము కొంత ప్రయత్నం చేయాలని దేవుడు ఆశిస్తున్నాడు. శోధనపై విజయం పొందడానికి మనమెంత ఆశిస్తున్నామో, మనమేమి చేయాలని యిష్టపడుతున్నామో చూచుటకు శోధన జయించుటకు అసాధ్యమైనదిగా కనిపించే శోధనలను మన జీవితంలో కొన్నిసార్లు అనుమతిస్తాడు. ప్రతి క్రైస్తవుడు పాపమునకు దూరంగా వుండాలంటే, చేయవలసిన ప్రప్రథమమైన పని ఏదంటే, సాక్షాత్తు ప్రార్థనలు చేయుట. (నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదిగా బహుబలము గలదై యుండును" యాకోబు 5 : 16) మరియు ఫలము ఫలించుట. (యోహాను 15 : 1 - 8) దేవుడు మనలను శోధించడు. (యాకోబు 1 : 13 - 14) మన కోసం శోధనను ఆయన ఎదిరించడము లేదా మనం పాపం చేయాలని ఆశిస్తున్నప్పుడు మనలను నివారించడు. కొన్ని శోధనలు జయించుటకు మనకు చాలా ఏకాగ్రత, పట్టుదల, ప్రయత్నము అవసరమై వుంటుంది. పాపం కొరకైన బలమైన కోరికలను జయించుటకు ఒకసారికాక ఎన్నోసార్లు శోధనతో పోరాడవలసి వస్తుంది. ఈ పరిస్థితులలో మనం గెలుపొందాలనే ఆశించాలి, మనమెప్పుడు నిరాశ చెందకూడదు, వదిలిపెట్టకూడదు (యాకోబు 4 : 7) కాలక్రమేణా శరీరానికి సంబంధించి పాపపు అలవాట్లను నేర్చుకొంటాము. దీనివలన వరుసగా విజయాలను పొందుకుంటాము. అది జరుగుతుందని ఆశించు. అయితే అది నీలో జరగాలంటే దృఢ సంకల్పం, స్థిరచిత్తం కావాలి. ధైర్యంతో పరుగు కొనసాగించు. క్రీస్తులో విజయం పొందలేని పాపం ఏదీ లేదు.

కొన్ని విషయాల్లో, మన జీవితం నుండి శోధన శక్తిని దేవుడు అద్భుతరీతిగా తొలగిస్తాడు. అప్పుడు కొన్ని పాపాలు ఏ మాత్రం శోధనలుగా కనిపించవు. కొన్నిచోట్ల నీకు అది నిజమైతే, దేవునికి వందనాలు చెల్లించు. మరలా ఆ పాపం లోనికి వెళ్లకుండా జాగ్రత్తగా వుండుము. క్రీస్తును సమీపించిన వెంటనే పొగత్రాగే అలవాటు నుండి అద్భుతరీతిగా విడుదల కలిగిందని ఒక వ్యక్తి చెప్పాడు. అయితే యీ వ్యక్తి కొంతకాలమైన తర్వాత, తిరిగి శోధనలో పడి పొగ త్రాగుట మొదలుపెట్టాడు. మరలా దానికి బానిసై దాన్ని జయించుటకు ఆ ప్రత్యేక కృపను జారవిడుచు కున్నాడు. దాన్ని మళ్లీ జయించాలంటే, యిప్పుడా అలవాటు మానాలంటే ఎంతో ప్రయత్నం సంకల్పం కావాలి. ఒకసారి నీవు



వరుసగా శోధనలు జయిస్తే, మరలా వెనకకు వెళ్లకుండా జాగ్రత్తపడు. అలా చేయకపోతే నీవు తిరిగి ఆ పాపపు అలవాట్ల నుండి బయటపడుటకు ఎంతో కష్టపడవలసి వుంటుంది. అయినా దీనిని కూడా చేయగలము. దేవునికి సమస్తము సాధ్యము. (మార్కు 10 : 27) కనుక శోధనను జయించుట కొరకైన తర్వాత మెట్టు ఏదంటే, శోధనపై పోరాటాన్ని ఎన్నడు వదలుకోవద్దు, దానికి లోబడవద్దు. నీ మనసును విజయంపై వుంచు. సాకులు చెప్పకు, దేవుని కృప చేత ఆయన శక్తి చేత ఆయనే సమస్తం జరిగిస్తాడు.

- **శోధనను జయించుటకు దానిని లొంగదీయడానికి తీర్మానించుకొనుము.**

  ఆది.కాం. 4 : 7, కీర్తన 17 : 3 - 5, 57 : 7, 101 : 4, యాకోబు 4 :7-8.
- **పాపంపై ఆశను వృద్ధి చేయకుము. నిన్ను శోధించే విషయాలవైపు చూడకు లేదా ఆలోచింపకు. ద్విమనస్కుడిగా వుండకు, తప్పు మార్గాన్ని ద్వేషించు.**

  1 రాజు 18 : 21, కీర్తన 78 : 8, 36 : 37, 119 : 104, 113, మత్తయి 6 : 22 : 24, యాకోబు 1 : 5 - 8, 4 : 8.
- **పైనున్న వాటిపై మనసును నిలుపు. మనసు కోసం పోరాటంలో ఓడిపోకుము.**

  యెషయా 26 : 3, ఫిలిప్పీ 4 : 8, కొలొస్స 3 : 1 -4, హెబ్రీ 12 : 1 - 2, 1 పేతురు 1 : 13.
- **శోధన, పరీక్ష, కష్టసమయాల్లో కూడా దేవుని పట్ల కోపం పెంచుకొని నీ హృదయాన్ని కఠినపర్చుకొనకుము.**

  యోబు 1 : 22, 2 : 13, కీర్తన 95 : 7 - 11.
- **శోధనలో నీకు నష్టం వచ్చినా, హింస, శరీరహాని కలిగినా పాపమును ఎదిరించు టకు తీర్మానించుకొనుము.**

  యోబు 13 : 15, కీర్తన 119 : 87, 95, ఫిలిప్పీ 1 : 29 - 30, 2 తిమోతి 3 : 12, 1 పేతురు 4 : 1, హెబ్రీ 12 : 4.
- **దేవుని బహుమానం కొరకు ఎదురుచూడు, ఎందుకంటే, దేవుని చిత్తం జరిగించిన తర్వాత నీ విధేయతను బట్టి దేవుని ఆశీర్వాదములను నెమ్మదిగా నీవు పొందుకుంటావు.**

  మత్తయి 4 : 11, మార్కు 10 : 29 - 31, రోమా 2 : 4 - 11, 2 కొరింథీ 5 : 9 - 10, హెబ్రీ 10 : 36, 12 : 1 - 2, 1 పేతురు 1 : 13.
- **శ్రద్ధ కలిగి వుండు, అప్పుడు నీలో శ్రేష్ఠత, వివేకం, నిగ్రహణ, శక్తి, పట్టుదల,**

దైవభక్తి, సహోదర ప్రేమ, జాలి, కనికరాలను విశ్వాసం సరఫరా చేస్తుంది. వీటిని ఆచరణలో పెట్టడానికి మెలకువగా వుండ నిశ్చయించుకో. నీవు పడిపోకుండా, దేవుని పిలుపు ఏర్పాటు వల్ల నిశ్చయత కలిగి వుండు.

2 పేతురు 5 : 11.

- **"యేసు అయితే ఏమి చేయును?" అని ప్రశ్నించుకో. నీ పరిస్థితిలో యేసును ఊహించుకొనుము, ఆయన ఎలా స్పందిస్తాడో నీవూ అలాగే స్పందించు. నీకన్నా ముందుగా విజయశీలులైన వారి అలవాట్లను విశ్వాసాన్ని అనుకరించుము.**

1 కొరింథీ 11 : 1, హెబ్రీ 6 : 11 - 12, 13 : 7, 1 యోహాను 2 : 6.

**10. శారీరక తలంపులకు బదులు ఆత్మసంబంధమైన తలంపులు కలిగి వుండు.**

"శరీరానుసారమైన మనస్సు మరణమును, ఆత్మానుసారమైన మనస్సు, జీవమును సమాధానమునై యున్నది. (రోమా 8 : 6)

దేవుని ఆజ్ఞలకు ప్రతికూలంగా మన మనసు ఆలోచించి, మాట్లాడుటకు లేదా ఏదన్నా చేయుటకు శోధన ఒప్పించాలి. మన మనసులు ఆదేశం లేకుండా మన శరీరాలు మాట్లాడలేవు. కదలలేవు. మనలో గర్వపు తలంపులు లేకుండా మనం గర్వంగా ప్రవర్తించలేము. మనసు కోసం పోరాటంలో శోధన గెలవాలి. లేకుంటే అది మనచేత పాపం చేయించలేదు, కనుక మన మనసులను, ఆలోచనలను ఎంతో జాగ్రత్తతో కాపాడాలి. ఒక విషయం గురించి ఆలోచించకూడదని మనకు మనమే ఊరికే చెప్పుకోవడం చాలా కష్టం. ఎలాగంటే గులాబీ రంగు ఏనుగు గురించి తలంచకు, అని ఒక వ్యక్తికి చెప్పినట్లు. ఒక విషయమై ఆలోచించకూడదు అని ప్రయత్నించినా అది వ్యతిరేకతనే కల్గిస్తుంది. కనుక శోధనకు వ్యతిరేకమైన తలంపుల చేత మనం మనసులను నింపినప్పుడు ఫలితం వుంటుంది. అంటే, ఆత్మీయ తలంపులతో దేవుని సత్యంలో మన మనసులను నింపుకోవాలి. సాతాను ప్రణాళిక ఏదంటే, శోధనను మన ముందు వుంచి, ఆ తలంపులతో మన మనసును నింపడం. దాన్ని ఆకర్షణీయంగా వదలుకోలేకుండా చేయడం. తన అబద్ధాలకు ఎలాంటి వ్యతిరేకతనైనా బయటికి గెంటడం వాడి ప్రణాళిక. కాబట్టి వాడి అబద్ధాలకు బదులుగా ఆత్మీయ తలంపులను చేర్చాలన్నదే మన ప్రణాళిక కావాలి. పైనున్న వాటియందే నీ మనసును నిలిపి దేవుని సత్యము చేత నీ మనసును నింపి శోధనను పారద్రోలాలి. ఇది పదేపదే చేయుట ద్వారాను దీనిని అలవర్చుకొనుట ద్వారాను ఒకప్పుడు శోధనకు నీపై వున్న శక్తి యిప్పుడు ఏ మాత్రం వుండదని నీవు కనుగొంటావు. పైనున్న వాటియందు నీ మనసు నిలిపితే పాపం చేయుట నీకు కష్టతరము మాత్రమే కాదు అది అసాధ్యమవుతుంది కూడా.



- **భూసంబంధమైన వాటిపై కాక పైనున్న వాటిపై నీ మనసును నిలుపుకొనుము. నీ మనస్సును నూతనపర్చుకొనుము.**

రోమా 12 : 1 - 2, ఎఫెస్సీ 4 : 23, కొలొస్స 3 : 1 - 4.

- **నీ మనసును లేఖనంతో నింపు. దేవుని వాక్యాన్ని నీ మనసులోని ప్రథమస్థానంలో వుంచుకొనుము.**

యెహోషువ 1 : 8, కీర్తన 1 : 2, 18 : 21 - 23, 119 : 9 - 8, యోహాను 8 : 31 - 32.

- **సత్యమైన, మాన్యమైన, న్యాయమైన, పవిత్రమైన, రమ్యమైన ఖ్యాతి గల విషయాలపై మనసు నిలుపుకొనుడి.**

ఫిలిప్పీ 4 : 8.

- **యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృప విషయములో సంపూర్ణ నిరీక్షణ కలిగి వుండుము. దేవుని బహుమానం కొరకు ఎదురు చూడుము.**

2 తిమోతి 4 : 8, 1 పేతురు 1 : 13, హెబ్రీ 11 : 26.

- **ప్రతికూలమైన పిరికితనం గల వైఖరికి బదులు విశ్వాసం, ధైర్యం నింపుము.**

మత్తయి 14 : 26 - 33, మార్కు 11 : 22 - 24, యోహాను 14 : 1, ప్రకటన 21 : 8.

- **ఆయన వాక్కులు, వాగ్దానాలు, నిజములను విశ్వసించుము!**

హెబ్రీ 11 : 1 - 40.

- **ప్రార్థిస్తూ వుండు, ఎడతెగక ప్రార్థించు.**

లూకా 18 : 1, కొలొస్స 4 : 2, 1 థెస్సలో 5 : 17.

- **నీ పూర్ణ హృదయంతో దేవుని వెదుకుము, నీతి సాధనముగా నీ శరీరాన్ని అప్పగించుకొనుము.**

కీర్తన 63 : 1, 119 : 2 - 3, 10, యెషయా 26 : 8 - 9, 55 : 6, రోమా 6 :13.

- **నీతి కొరకు చురుకుగా ప్రయత్నించు, దేవుని ఆజ్ఞలను పాటించడానికి త్వరపడు. ఆత్మను విత్తు, ఇతరులకు సహాయపడే కార్యాలు, దేవుని రాజ్యాన్ని విస్తరించే పనులు చేయి.**

కీర్తన 119 : 59 - 60, మత్తయి 6 : 33, రోమా 14 : 19, గలతి 6 : 8 -9, 2 తిమోతి 2 : 22.

11. **దేవుని ఆశీర్వాదములన్నిటి కొరకై కృతజ్ఞతలు చెల్లించి సంతోషించు.**

"ప్రతి విషయమందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తు నందు మీ విషయంలో దేవుని చిత్తము". 1 థెస్స 5 : 16 - 18.

మన ప్రస్తుత పరిస్థితి వలన కలిగిన అసంతృప్తి నుండి పలు శోధనలు ఉద్భవిస్తాయి. దానికన్నఎక్కువ కావాలి లేదా దీనికన్న మంచిది కావాలి అని ఆశిస్తూ ఈర్ష్యపడుతుంటాము. మనలను మనం తక్కువ వారిగా ఎంచుకొనుటకు మనం ఇష్టపడము. కనుక ఇతరుల కన్నా మనం మేలైన వారమని నిరూపించుటకు వారిలో తప్పులు వెదుకుతుంటాము. హృదయం గర్వంతో నిండుకొని, ఇతరులను తృణీకరిస్తాము. ఒకానొక శోధనకు లొంగేలా చేసేది నీ జీవితంలో ఏది వున్నదో దాన్ని వెదకి తీయుటకు ప్రయత్నించుము. తీరని అవసరతలు ఏవి వున్నాయో గ్రహించి వాటిని తీర్చమని క్రీస్తును అడుగు. నీకేమి వున్నాయో, నీవేమై యున్నావో దాని కొరకు కృతజ్ఞతలు కలిగి వుండేలా చేయమని ప్రార్థించు. ఎవరి మీదనైనా కోపపడి శోధనలో పడుతున్నావా? వారికోసం సంతోషించు, కృతజ్ఞతలు తెల్పు వారికోసం ప్రార్థించు. వారు నీ శత్రువులై, వారిపై నీకు కోపం రాదు. నీకేదైనా కావాలా లేదా నీకు కొరతగా వున్న దాని గురించి చింతిస్తున్నావా? నీకున్న వాటికై కృతజ్ఞతలు తెలుపుము. దేవుడు నీకనుగ్రహించిన వాటన్నిటి గురించి ఆలోచించుము. అప్పుడు ఇంకా ఎక్కువ కావాలనే దురాశ మటుమాయమవుతుంది.

- **యేసుక్రీస్తులో ఆనందించు, ఆయన నీ కొరకై చేసిన కార్యాల గురించి ఆయనను స్తుతించు. ఆయనలో సంతోషించుము.**

  కీర్తనలో 2 : 11 - 12, 35 : 9, 95 : 1-2, రోమా 8 : 31 - 39, కొలొస్స 3 : 15 - 17.

- **కృతజ్ఞత గల మనిషిగా జీవించు. అన్నిటిలో కృతజ్ఞత చెల్లించు, నీ విషయంలో అది దేవుని చిత్తం.**

  ఎఫెసీ 5 : 20, కొలొస్స 3 : 17, 1 థెస్స 5 : 16 - 18.

- **నీకు దేవుడు అనుగ్రహించిన మంచి వాటిని గుర్తు చేసుకొనుము. నీకు లేని వాటిపై నీ మనసును నిలుపకుము. దేవుని ఆశీర్వాదములలో దేనిని మరువకుము.**

  కీర్తన 103 : 1 - 5.

- **ఎల్లప్పుడు సంతోషించుము.**

  కీర్తన 9 : 1 - 2, 22 : 22 - 24, 40 : 1 - 4, 63 : 3 - 5, 77 : 6, 108 : 1 - 6, యెషయా 12 : 5, ఎఫెసీ 5 : 19, కొలొస్స 3 : 16.



- **స్థిరమైన హృదయంతో దేవునికి కీర్తనలు పాడుము. ఆయనను స్తుతించుట మరువకుము.**

  కీర్తన 9 : 1 -2, 22 : 22 - 24, 40 : 1 - 4, 63 : 3 - 5, 77 : 6, 108 : 1 - 6, యెషయా 12 : 5, ఎఫెసీ 5 : 19, కొలొస్స 3 : 16.

- **క్లిష్ట పరిస్థితుల్లో, బలహీనతల్లో, పరీక్షా సమయాల్లో కృతజ్ఞతలు చెల్లించు.**

  రోమా 5 : 3 - 5, 8 : 28, 2 కొరింథీ 12 : 7 - 10, యాకోబు 1 : 2 - 4, 1 పేతురు 1 : 6 - 9.

12. **శారీరక ప్రాముఖ్యతల నుండి వెనక్కి వెళ్లి ఆత్మలో నీ జీవితమును కట్టుకో.**

"నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి అని వ్రాయబడి వున్నది. కాగా, మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశలననుసరించి ప్రవర్తింపక, మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులై యుండుడి". 1 పేతురు 1 : 14 - 16.

చాలాసార్లు, ముఖ్యంగా మనం అలసిపోయినప్పుడు, శోధనలకు లొంగిపోయే ఆస్కారముంటుంది. మోహం, చికాకు, కోపం, సోమరితనం, ఇతర పాపములు అలసటను లేదా నిద్రలేమిని కలిగిస్తాయి. అప్పుడు ఒక రాత్రి మంచినిద్ర సరియైన విశ్రాంతినిచ్చుటే దీనికి సరియైన నివారణ. మరికొన్ని సమయములలో మనలను ఎలా తప్పు త్రోవలో పెట్టాలో తెలిసిన వారి మధ్యన మనముండవచ్చు. మనల్ని పాత అలవాట్లనుబట్టి మనం త్వరగా పాత పాపపు అలవాట్లలో పడిపోతుంటాము. ఒకటి మరొకదానికి దారితీస్తుంది. ఒక వాదము మొదలై పరిస్థితులు రానురాను విషమిస్తాయి. లేదా మనం ఒక రకంగా పాపం చేసిన వారమైతే ఆ కుళ్లిన పండు నుండి మొదటి ముక్కను కొరికినవారమవుతాము. ఆ మొదట పాపం వలన ఇంకా పాపం చేయడానికి శోధింపబడతాము. అది ఒక బంతిని ఎత్తైన ప్రదేశం నుండి పాపం వైపుగా జారవిడిచినట్లుగా వుంటుంది. అది ఇంకా ఇంకా క్రిందికి దొర్లిపోతుంది. పరిస్థితి ఏమైనా, పాపం వైపుకు వెళ్లే కదలికను ఆపాలి. ముఖ్యంగా వెనక్కి నడపాలి. మనం చేయవలసినదేమంటే దాన్ని గమనాన్ని మార్చి దానికి భిన్నంగా వెళ్లాలి. అది నిద్రయైనా లేదా సువార్తను ధైర్యంగా పంచుకొనుటయైనా లేదా పాపం గురించి వ్యతిరేకంగా మాట్లాడవలసి వచ్చినా, పాపం యొక్క కదలికను మన శరీరంలో ఆపి, ఆత్మలో తిరిగి నీ జీవితాన్ని కట్టుము. శోధన వచ్చినప్పుడు చివరి మెట్టు ఏదంటే, ఆ పరిస్థితి నుంచి దూరంగా తొలగిపోవుట. నీ బైబిలును చదువుట, మంచి విశ్రాంతిని తీసుకొని పునః

నిర్మాణ దశలను ఆసక్తితో అభ్యసించుట, అప్పుడు నీ జీవితాన్ని ఆత్మలో కట్టుకొని శారీరక వేగాన్ని వెనక్కి తిప్పగలవు.

- క్రమంగా మంచి విశ్రాంతిని పొందేలా నీ జీవితాన్ని క్రమపర్చు, త్వరగా నిద్రకు ఉపక్రమించి ప్రభువును సమీపించుటకు త్వరగా నిద్రలే.

  కీర్తన 4 : 8, 119 : 147 - 148, 127 : 1 - 2, సామెతలు 3 : 21-24, 8 : 34.

- గెలుపు కోసం పందెంలో పరుగెత్తుము. నీ కార్యక్రమాన్ని పరీక్షించు. అనవసరమైన పనులను వదులుకో. సమయాన్ని వృద్ధి చేయి. వినోదానికి సంబంధించిన పనులను తగ్గించుకో. టెలివిజన్‌లను కట్టివేసి, ఆ సమయాన్ని ప్రయోజనాత్మకంగా వినియోగించుము.

  1 కొరింథీ 9 : 24 - 27, ఎఫెసీ 5 : 15 - 17.

- ఉపవాసముంటూ, బైబిలు సంబంధమైన బోధనలు వింటూ, దేవుని స్తుతిస్తూ, ఇతర విశ్వాసులతో సహవాసం చేస్తూ, అభ్యసిస్తూ శారీరక కోరికలను నియంత్రించుము. దేవుని వాక్యానికి ప్రార్థనకు నిన్ను నీవే సమర్పించుకొనుము.

  మార్కు 2 : 20, అపో. కార్య 6 : 4, కొలొస్స 3 : 16, హెబ్రీ 10 : 24 - 25.

- నీ మాటల్లో, తలంపుల్లో, క్రియల్లో పవిత్రుడవై ఉండుము.

  మత్తయి 5 : 48, 1 పేతురు 1 : 14 - 16.

- దేవునితో నీ సంబంధాన్ని తిరిగి నిర్మించుకొనుము. ఈ మెట్లను జాగ్రత్తగా అవలంబించుము.



# శోధన నెదుర్కొనుట కొరకైన సారాంశము

బి. శోధన వచ్చినపుడు దానిని ఎదుర్కొనుము.

శోధింపబడిన ప్రతిసారి దాని జయించుటకు త్వరగాను, నిశ్చయంగాను ఎదిరించు.

"అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును" యాకోబు 4 : 7 - 8.

1. **శోధనను గుర్తించుము. పాపమంటే ఏమిటి? నీవెలా శోధింపబడతావు అనే విషయాల గురించి అజ్ఞానంగా ఉండకుము.**

   "మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు. మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" (గలతి 6 : 7)

2. **పాపం యొక్క పరిణామాలను, శోధన తెచ్చే అవకాశం కార్యరూపం దాల్చే శక్తిని గుర్తించుము.**

   "ఏలాగనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరము నుండి క్షయమను పంటను కోయును. ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మ నుండి నిత్యజీవమను పంట కోయును" (గలతీ 6 : 8)

3. **పాపమునకు వచ్చే ప్రతిఫలం బాధ, నాశనం, ఉగ్రత, తీర్పు అని గుర్తించుము.**

   "అప్పటి క్రియల వలన మీకేమి ఫలము కలిగెను? వాటిని గురించి మీరిప్పుడు సిగ్గుపడుచున్నారు కారా? వాటి అంతము మరణమే" (రోమా 6 : 21)

4. **లేఖనమును వల్లించి ప్రభువు నామంలో కీడును ఎదిరించుము.**

   "యేసు వానితో - "సాతానా, పొమ్ము, ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రమే సేవింపవలెను అని వ్రాయబడియున్నదనెను" మత్తయి 4 : 10.

5. **శోధనను వెంటనే ఖచ్చితంగా దృఢంగా తిరస్కరించుము.**

   "కాబట్టి శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి. మరియు మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి". (రోమా 6 : 12, 13)

6. **శోధన పుట్టే చోటు నుండి వెంటనే వైదొలగు, పారిపొమ్ము?**

   "నీవు యవనేచ్ఛల నుండి పారిపొమ్ము. పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితో కూడ నీతిని, విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము" (2 తిమోతి 2 : 22)

7. **పాపం విషయమై మరణించినట్లు దేవుని కొరకై జీవిస్తున్నట్లు నిన్ను నీవే ఎంచుకో.**

"ఏలయనగా ఆయన చనిపోవుట చూడగా, పాపము విషయమై ఒక్కమారే చనిపోయెను గాని ఆయన జీవించుట చూడగా, దేవుని విషయమై జీవించుచున్నాడు. అటువలే మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసు నందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచుకొనుడి". రోమా 6 : 10 - 11.

8. **నీకు సహాయం చేయమని దేవుని కోరుకొనుము.**

"యెహోవా, నా ప్రభువా, నా కన్నులు నీ తట్టు చూచుచున్నవి. నీ శరణుజొచ్చియున్నాను. నా ప్రాణము ధారపోయకుము. నా నిమిత్తము వారు ఒడ్డిన వల నుండి పాపము చేయువారి ఉచ్చుల నుండి నన్ను తప్పించి కాపాడుము". కీర్తన 141 : 8 - 9.

9. **ఎట్టి పరిస్థితిలోనైనా జయించుటకు తీర్మానించుకొనుము.**

"మూర్ఖచిత్తుడు నా యొద్ద నుండి తొలగిపోవలెను. దౌష్ట్యమును నేను అనుసరింపను" (కీర్తన 101 : 4)

10. **శారీరక తలంపులకు బదులు ఆత్మసంబంధమైన తలంపులు కలిగి వుండు.**

"శరీరానుసారమైన మనస్సు మరణమును, ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది. రోమా 8 : 6.

11. **దేవుని ఆశీర్వాదములన్నిటి కొరకై కృతజ్ఞతలు చెల్లించి సంతోషించు.**

"ప్రతి విషయమందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తు నందు మీ విషయములో దేవుని చిత్తము". (1 థెస్సలో 5 : 16 - 18)

12. **శారీరక ప్రాముఖ్యతల నుండి వెనక్కి వెళ్లి ఆత్మలో నీ జీవితమును కట్టుకో.**

"నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి అని వ్రాయబడి యున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశలననుసరించి ప్రవర్తింపక, మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులై యుండుడి" 1 పేతురు 1 : 14 - 16.